విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

బుధవారం 25 డిసెంబర్ 2024 8 పేజీలు epaper.visalaandhra.com

రేపు సీపీఐ శతాబ్ది ఉత్సవాలు

- అద్దంకి బస్టాండ్ నుండి ప్రదర్శన
- సీబీఎన్ రీడింగ్ రూమ్ ఆవరణంలో బహిరంగ సభ
- హాజరుకానున్న సీపీఐ రాష్ట్ర నాయకులు
- జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు : పేదలకు అండగా నిలిచిన సీపీఐ శతాబ్ది ఉత్సవాల ప్రారంభసభ ఒంగోలులో ఈనెల 26న గురువారం నిర్వహిస్తున్నట్లు సీపీఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించి, కార్మికుల వర్గానికి అండగా నిలిచి, రైతాంగ పోరాటాలలో ముందు నిలిచి పోరాటాలు చేసి, భూ పోరాటాల ద్వారా లక్షలాదిమంది పేదలకు భూములు అప్పగించి, తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమానికి నాయకత్వం వహించి, దేశంలోని పేదల సమస్యల పరిష్కారానికి ముందు నిలిచి పోరాడి సాధిస్తున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని పేర్కొన్నారు. సీపీఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 26న ఒంగోలులో అద్దంకి బస్టాండ్ నుంచి సివిఎన్ రీడింగ్ రూమ్ వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం సివిఎన్ రీడింగ్ రూమ్ ఆవరణంలో బహిరంగసభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ బహిరంగ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, మాజీ ఎమ్మెల్సీ, సిపిఐ రాష్ట్ర నాయకులు పి జే చంద్రశేఖర్రావు, సీపీఐ రాష్ట్ర నాయకులు నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న) హాజరవుతున్నట్లు తెలిపారు. 26 నుంచి జిల్లా వ్యాప్తంగా సీపీఐ శత జయంతి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు అభ్యుదయవాదులు, విద్యావంతులు, సీపీఐ అభిమానులు, ప్రజలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ప్రజలకు మంత్రి రవికుమార్ క్రిస్మస్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర - అద్దంకి : క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రైస్తవ సోదర,సోదరీమణులకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు.మంగళవారం ఆయన పత్రిక ప్రకటన ద్వారా మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకుంటారని ఏసుప్రభు జీవనం అందరికీ ఆదర్శప్రాయమని తన బోధనల ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గ నిర్దేశం చేశారని పేర్కొన్నారు.నిస్సహాయులపై కరుణ,సాటివారిపై ప్రేమ,క్షమ,సహనం, దాతృత్వం,త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి ఏసుప్రభు అందించిన మహోన్నత సందేశాలని తెలిపారు.క్రీస్తు జన్మదినోత్సవాన్ని క్రైస్తవ సోదరులంతా కుటుంబ సభ్యులతో సంతోషంగా వేడుకగా జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు.

బాల సదన్‌ను సూర్యకుమారి సందర్శన

విశాలాంధ్ర - ఒంగోలు టౌన్: బాల సదన్‌ను రాష్ట్ర మహిళా స్త్రీ శిశు సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సూర్య కుమారి మంగళవారం సందర్శించారు. చిన్నారులు బాల సదన్‌కు ఎప్పుడు వచ్చారు ? ..... ఎలా వచ్చారు ? అనే విషయాలను తెలుసుకుని వారిని తల్లిదండ్రుల చెంతకు త్వరగా చెరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి చిన్నారి పాఠశాలకు వెళ్లేలా చూడాలని చెప్పారు. వారిని దత్తత తీసుకునే తల్లిదండ్రుల చెంతకు చేర్చాలని వారికి ఒక కుటుంబం ఏర్పడేలా చూడాలని సూచించారు. క్రిస్టమస్ వేడుకలలో పాల్గొని చిన్నారులకు పండుగ ప్రాముఖ్యతను తెలిపారు. ఒంగోలు ఆర్ డీఓ లక్ష్మి ప్రసన్న, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హెన సుజన్, జిల్లా బాలల సంక్షేమాధికారి దినేష్ కుమార్ బాల సదన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఫిర్యాదులపై అధికారులకు అవగాహన ఉండాలి

కలెక్టర్ జె.వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థపై జిల్లా అధికారులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. ప్రజా సమస్యలపై వచ్చిన ఫిర్యాదుల పరిష్కారముపై అవగాహనకు సంబంధించి మంగళవారం కలెక్టరేట్ వీసీ హాలులో జిల్లా అధికారులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో వచ్చిన ఆర్జీలు, ప్రత్యేకంగా నిర్వహించే జిల్లా గిరిజన సంక్షేమ శాఖ, విభిన్న ప్రతిభావంతుల సమస్యల పై వచ్చే అర్జీలు, ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి వచ్చే అర్జీలను పీజీఆర్ఎస్ పోర్టల్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 29 శాఖలకు సంబంధించి అధికారులకు ఫిర్యాదుల పరిష్కారంకు లాగిన్స్ ఇవ్వడం జరిగిందన్నారు. ఫిర్యాదులు మండల స్థాయి, గ్రామస్థాయి, జిల్లా స్థాయి ఉంటాయని తెలిపారు. జిల్లా అధికారులు ప్రజా ఫిర్యాదులను పరిష్కరించడంలో అలసత్వం వహిస్తున్నారన్నారు. ఫిర్యాదులను సరైన కారణములు చూపకుండా తిరస్కరిస్తున్నారన్నారు. ఆ ఫిర్యాదులు మరల పున రావృతం అవుతున్నాయని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ-ఆడిటింగ్, పెండింగ్, ఫోన్ కాల్స్, ప్రజల సంతృప్తి, అసంతృప్తిపై తీసుకోవలసిన చర్యల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు తెలియజేశారు. జిల్లా అధికారులు లాగిన్ ఏ విధంగా ఓపెన్ చేయాలి, ఫిర్యాదులను ఏవిధంగా ఆడిటింగ్ చేయాలో తెలిపారు. పరిష్కరించిన ఫిర్యాదులపై పరిష్కార మార్గం, ఫిర్యాదుదారుని యొక్క స్పందనను తెలుసుకోవడం పై జిల్లా అధికారులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రజా ఫిర్యాదులను పరిష్కరించుటకు ఆయా శాఖల అధికారులు సిబ్బందిని ఏర్పాటు చేసుకుని వివరాలు తెలపాలన్నారు. సిబ్బందికి, జిల్లా అధికారులకు గురువారం ముఖ్య ప్రణాళిక అధికారి ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా ప్రజా ఫిర్యాదులను పారదర్శకతో, సమర్థత, బాధ్యతతో నిర్ణీత కాలంలోగా పరిష్కరించుటకు మార్గం ఏర్పడుతుందన్నారు. ఫిర్యాదులను పరిష్కరించిన తర్వాత ఆ ఫిర్యాదుదారునికి ఫోన్ చేయాలన్నారు. సమస్య పరిష్కారం అయినందుకు వారు సంతృప్తి పొందారా లేదా అని తెలుసుకోవాలన్నారు. ఈ విధంగా చేయడం వలన ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం ఏర్పడుతుందన్నారు. అధికారుల పట్ల గౌరవం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అర్జీ దారునితో ఫిర్యాదు పరిష్కార స్వభావమును,అభిప్రాయమును ఫోన్ ద్వారా వారితో మాట్లాడటం ప్రత్యక్షంగా చేసి అధికారులకు అవగాహన కల్పించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార దిశలో జిల్లా మొదటి స్థానంలో ఉండేందుకుగాను జిల్లా అధికారులందరూ చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. బాపట్ల జిల్లాలో 33 శాఖలకు సంబంధించి ఉన్నటువంటి ప్రధాన పనితీరు సూచికలను సరి చేసుకోవాలని ఆయన అన్నారు.రాబోయే జిల్లా కలెక్టర్ల సమావేశంలో పనితీరులో బాపట్ల జిల్లా మొదటి స్థానంలో ఉండే విధంగా సమస్యలపై సమీక్ష చేసుకొని

- మిగతా 2 లో

జిల్లాలో 110.4మి.మీల వర్షపాతం నమోదు

విశాలాంధ్ర - ఒంగోలు టౌన్: జిల్లాలో మంగళవారం 110.4మి.మీలు, సరాసరి 2.9 మి.మీల వర్షపాతం నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. అందులో అత్యధికంగా కొత్త పట్నం 11.4 మి.మీలు, జరుగుమల్లి 10.0, నాగులుప్పల పాడు 8.0, చీమకుర్తి 7.0, ఒంగోలు, తాళ్లూరు లలో 6.4 మి.మీలు, సంతనూతల పాడు, మద్దిపాడులలో 6.0 మి.మీలు, శింగరాయ కొండ 5.8, కొండేపి 5.4, దర్శి, టంగుటూరులలో 4.2 మి.మీలు, ముండ్లమూరు 3.8, పొన్నలూరు 3.2, మర్రిపూడి 3.0, యర్రగొండ పాలెం, దొనకొండ, మార్కాపురం, కొనకల మిట్ల, కనిగిరి, పామూరులలో 2.0 మి.మీల చొప్పున, సీఎస్ పురం 1.4, పెద్దార వీడు 1.2, కురిచేడు, అర్ధవీడు తర్లుపాడు, హనుమంతుని పాడు, వెలిగండ్లలో 1.0 మి.మీల చొప్పున వర్షపాతం నమోదైంది.

అమరవీరుల ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

విశాలాంధ్ర-ఒంగోలు : ముస్లిం సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను ఆప్ కి ఆవాజ్ ఎలుగెత్తి చాటిందని మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ షేక్ మహబూబ్ అన్నారు. మంగళవారం దోస్తీ ఫౌండేషన్ కార్యాలయంలో ఆప్ కి అవాజ్ ప్రచురించిన అమరవీరుల ప్రత్యేక సంచికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహబూబ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి 1927 డిసెంబర్ 19వ తేదీన ఉరికొయ్యలను ముద్దాడిన అమరుల పండిత రాంప్రసాద్ బిస్మిల్, అష్ఫాఖుల్లా ఖాన్ మత సామరస్యానికి చిహ్నంగా నిలిచారని చెప్పారు. వారి స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం నేడు ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. హిందూ ముస్లిం సోదరుల ఐక్యతే దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తుందని చెప్పారు. ఒంగోలు నగరాభివృద్ధి కమిటీ అధ్యక్షులు మారెళ్ల సుబ్బారావు మాట్లాడుతూ పరమత సహనం కలిగిన దేశంగా భారత దేశానికి ప్రపంచంలో ఎంతో పేరుందని చెప్పారు. అష్ఫాక్, రాంప్రసాద్ బిస్మిల్ లాంటి పోరాట యోధుల జీవితాలను అధ్యయనం చేయడం నేటి తరానికి అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం ఏ సాలర్, మైనారిటీ నాయకులు షేక్ జానీ బాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-ఒంగోలు : క్రిస్మస్ అంటే ఏసు ప్రభువును ఆరాధించే రోజు. విశ్వవ్యాప్తంగా ప్రజలందరిలో ప్రేమ,సహనం, శాంతి, కరుణ కూడిన విశ్వాసపూరితమైన, ఏసుక్రీస్తు చూపిన మార్గం మనందరికీ అనుసరణీయం అని శిద్దా రాఘవరావు అన్నారు. క్రైస్తవ సోదర,సోదరీమణులు అందరూ కలిసి శాంతి, సామరస్యం కోసం ఏసు ప్రభువును భక్తిశ్రద్ధలతో ప్రార్థించాలని కోరారు. రాష్ట్ర ప్రజలు క్రిస్మస్ పండగ సంతోషంగా జరుపుకోవలని ఆకాంక్షించారు. క్రైస్తవ సోదరులకు తన హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియచేస్తునట్లు శిద్దా రాఘవరావు ఒక ప్రకటనలో తెలిపారు.

వెలిగండ్ల ప్రజలకు క్రిస్టమస్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-వెలిగండ్ల : కనిగిరి నియోజకవర్గ, వెలిగండ్ల ప్రజలకు క్రిస్టియన్ సోదరీ సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలను ప్రకాశం జిల్లా జడ్పిటిసి సంఘం అధ్యక్షులు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి తెలిపారు ఈ క్రిస్మస్ ని జరుపుకునే సోదరీ సోదరీమణులు ఆయుఆరోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ప్రజలందరికీ ఏసుక్రీస్తు ఆశీస్సులు కలగాలని ఆయన ఆకాంక్షించారు ప్రభువు మార్గం ఏకైక మార్గమని ఆయన సూచించారు.

ఎంపీపీ గంగసాని లక్ష్మి హుసేన్ రెడ్డి క్రిస్మస్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-పామూరు : ఏసుక్రీస్తు పుట్టిన రోజు ప్రపంచ మానవాళి అందరికీ పండుగ రోజు, ప్రజల ఈతి బాధలను, కష్ట నష్టాలను తొలగించేందుకు మానవ రూపంలో ఉదయించిన ఏసుప్రభు ను ఆరాధిస్తూ క్రిస్మస్ పండుగ నిర్వహించు కుంటున్న మండల ప్రజలందరికీ గంగసాని హుసేన్ రెడ్డి ఒక ప్రకటన లో శుభాకాంక్షలు తెలియజేశారు. ఏసుక్రీస్తు ప్రబోధించిన ప్రేమ, దయ, కరుణ, సహనం, వాత్సల్యం సాటి మానవుల పట్ల చూపి వారిని మంచి మార్గంలో నడిపించాల్సిన బాధ్యత ప్రజలందరికి ఉందని క్రీస్తు బోధనలు ప్రస్తుత సమాజానికి అనుసరణీయమని పాపులను ఉద్ధరించుట కొరకు శిలువ వేయబడిన ఏసుక్రీస్తును నేడు ప్రపంచవ్యాప్తంగా స్మరించుకుంటు న్నారని ఆమె అన్నారు. ఈ క్రిస్మస్ సందర్భంగా ప్రజలందరి జీవితాల్లో వెలుగులు, సంతోషాలు నిండాలని, యేసుక్రీస్తు అందరి జీవితాల్లో, కుటుంబాల్లో వెలుగులు నింపాలని లక్ష్మి హుసేన్ రెడ్డి కోరారు.

పంటలు నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : రైతులు రవి సీజన్లో పండిస్తున్న పంటలను ఈ క్రాఫ్ నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి రంగా కృష్ణ రైతులకు సూచించారు. మంగళవా రం మండలంలోని హుస్సేన్‌పురం వెంగళరెడ్డిపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబి సీజన్లో పండించే పంటలను ఈక్రాఫ్ నమోదు చేసుకోవాలని అన్నారు, ఈ క్రమంలో క్రాఫ్ ఇన్సూరెన్స్ ఈ నెల 31 వరకు పెంచినట్లు తెలిపారు. వరిలో ఆకు మడత తెగులు ఎక్కువగా ఉన్నందువలన ఎస్ పెట్ 1.5 గ్రా కార్ఫోహైడ్రేట్లు 2.00గ్రాములు లీటర్ నీటితో కలిపి పిచికారి చేయాలని, కంది పంటలు చుట్టు పురుగు కంది పెరిగే దశను ఆశిస్తుందని ఆకులను పూతలను చుట్టుగా చుట్టుకోవడం లోపల ఉండి గీరుకొని తింటుంటాయని నివారణ క్లోరి పైరీ పాస్,2.5మీ.లి ఒక లీటర్ నీటితో కలిపి పిచికారి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి హనుమాన్ సాహెబ్ ఏఈఓ, విఏఏ, ఏహెచ్ఓ రైతులు పాల్గొన్నారు.

అవగాహన ఉండాలి

(మొదటిపేజీ తరువాయి)

ముందుకు పోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన ఫిర్యాదులు,పరిష్కార స్వభావంపై ఆరా తీశారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా అధికారులు,రెవెన్యూ డివిజనల్ అధికారులు,బాపట్ల మున్సిపల్ కమిషనర్,తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-ఒంగోలు : ఏసుక్రీస్తు పుట్టిన రోజు ప్రపంచ మానవాళి అందరికీ పండుగ రోజు, ప్రజల ఈతి బాధలను, కష్ట నష్టాలను తొలగించేందుకు మానవ రూపంలో ఉదయించిన ఏసుప్రభు ను ఆరాధిస్తూ క్రిస్మస్ పండుగ నిర్వహించుకుంటున్న ప్రకాశం జిల్లా ప్రజలందరికీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా నేడు ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. ఏసుక్రీస్తు ప్రబోధించిన ప్రేమ, దయ, కరుణ, సహనం, వాత్సల్యం సాటి మానవుల పట్ల చూపి వారిని మంచి మార్గంలో నడిపించాల్సిన బాధ్యత ప్రజలందరికి ఉందని క్రీస్తు బోధనలు ప్రస్తుత సమాజానికి అనుసరణీయమని పాపులను ఉద్ధరించుట కొరకు శిలువ వేయబడిన ఏసుక్రీస్తును నేడు ప్రపంచవ్యాప్తంగా స్మరించుకుంటున్నారని ఆయన అన్నారు. ఈ క్రిస్మస్ సందర్భంగా ప్రజలందరి జీవితాల్లో వెలుగులు, సంతోషాలు నిండాలని, యేసుక్రీస్తు అందరి జీవితాల్లో, కుటుంబాల్లో వెలుగులు నింపాలని సైదా కోరారు.

ప్రజలకు ఎమ్మెల్యే ముత్తుముల క్రిస్మస్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర- గిద్దలూరు : ప్రేమ, కరుణ ద్వారా మానవాళిలో ఆనం దం నింపిన యేసుక్రీస్తు జీవితం అందరికీ ఆదర్శప్రా యమని యేసుక్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పర్వదినాన్ని ప్రజలంతా సుఖసంతోషాలతో జరుపుకోవాలని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆకాంక్షించారు.

రైతులు పిడిఎస్ఎస్ యాప్ ఉపయోగించుకోండి

విశాలాంధ్ర-పిసీపల్లి : మండలంలోని రైతులందరూ తమ చరవాణిలో పిడిఎస్ఎస్ యాప్‌ను డౌన్లోడ్ చేసుకుని అనుసరించారని మండల వ్యవసాయ అధికారి కే ప్రకాష్ రావు అన్నారు. మండలంలోని పెదచెర్లోపల్లి రైతు సేవా కేంద్రంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పిడిఎస్ఎస్ యాప్‌ను తమ చరవాణిలో డౌన్లోడ్ చేసుకోవడం ద్వారా పంటలో ఉన్న చీడపీడలు నివారణకు ఆ యాప్‌లో ఓ ఫోటో తీసి సబ్మిట్ చేస్తే సంబంధిత పంటకు ఎంత మోతాదులో పురుగు ముందు పిచికారీ చేయాలో తెలియజేస్తుందని రైతులందరూ ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని ఉపయోగించుకోవాలన్నారు. మండలంలోని రైతులందరూ పంటలకు ఇన్సూరెన్స్ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు తుఫాను నేపథ్యంలో వరి కోసే రైతులు వాయిదా వేసుకోవాలని వర్షాలు కారణంగా అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ పుల్లయ్య గ్రామ వ్యవసాయ సహాయకులు మనోహర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

బాలుడిని తల్లి చెంతకు చేర్చిన పోలీసులు

విశాలాంధ్ర-పామూరు : సక్రమంగా పాఠశాలకు వెళ్లడం లేదని తల్లి మందలించడంతో ఇంటి నుండి వెళ్లిపోయిన బాలుడిని 24 గంటల్లో తల్లి చెంతకు చేర్చిన సంఘటన మండల కేంద్రమైన పామూరు పట్టణంలో మంగళవారం జరిగింది. ఎనిమిదో తరగతి చదువుతున్న 13 బాలుడు ఇంటి నుండి సోమవారం సాయంత్రం పారిపోయి ఒంగోలు నగరం రైల్వే స్టేషన్ రోడ్డులో నిరుత్సాహముతో ఉండగా హోంగార్డు మదనమోహన్ గమనించాడు. బాలుడిని దగ్గరికి తీసుకొని భోజనం పెట్టించి వివరాలు సేకరించాడు. పామూరుకు చెందిన విద్యార్థి కావడంతో వెంటనే సిఐ భీమా నాయక్‌కు సమాచారం అందించారు. భీమానాయక్ ఆదేశాలతో టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఉంచారు. సిఐ భీమా నాయక్, ఎస్ఐ కిషోర్ బాబులు బాలుడు తల్లిని పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి అప్పగించారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో హోంగార్డ్ మదనమోహన్ ను ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అభినందించారు.

శతాబ్ది ఉత్సవాలు విజయవంతం చేయండి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : శతాబ్ది ఉత్సవాల ప్రారంభం సందర్భంగా ఈనెల 26న ఒంగోలులో జరుగు ప్రదర్శన, బహిరంగ సభలను విజయవంతం చేయాలని సీపీఐ యర్రగొండపాలెం నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో బహిరంగ సభల గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ రైతు సంఘాల ద్వారా దున్నేవాడికి భూమి కోసం, న్యాయమైన ధరల కొరకు పోరాటాలు నిర్వహించి ఉందన్నారు. మహిళా సంఘాల ద్వారా వారిలో చైతన్యం పెంపొందించి వారికి హక్కులు, సమాన వేతనాలు, వీటన్నింటి కోసం పోరాడిందన్నారు. అందువల్లే స్వతంత్ర భారతదేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఒక ముఖ్యమైన రాజకీయ పార్టీగా రూపొందిందన్నారు. దేశంలో చాలా ప్రతిష్ట పొందిన గొప్ప రచయితలు, కవులు, మేధావులు, సైంటిస్టులు ఇలాంటి వారంతా భారత కమ్యూనిస్టుపార్టీ వెనుక ఉండి పోరాటం చేశారన్నారు. అధికారంలోకి రాకపోయినా ప్రజలను చైతన్యవంతులను చేసి ప్రశ్నించడం నేర్పించాము, వర్గ దోపిడీకి వ్యతిరేకంగా, అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటాలు నేర్పించామన్నారు. ప్రభుత్వాలు భూముల్ని పంచడానికి నిరాకరిస్తే చండ్రా రాజేశ్వరావు (సి.ఆర్) నాయకత్వాన భూపోరాటాల ద్వారా లక్ష ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచాము, భాషాప్రయుక్త రాష్ట్రాల కోసం పోరాడి సాధించాము, పంజాబ్లో, కాశ్మీర్లో వేర్పాటువాదులకు వ్యతిరేకంగా దేశ భౌగోళిక సమగ్రతను కాపాడారని తెలిపారు. ఇంతటి త్యాగపూరిత చరిత్ర కలిగిన సీపీఐ శతాబ్ది ఉత్సవాల ప్రారంభం సందర్భంగా 26 సాయంత్రం 3గంటలకు ఒంగోలు అద్దంకి బస్టాండ్ సెంటర్ నుండి గొప్ప ప్రజా ప్రదర్శన అనంతరం సీవీఎన్ రీడింగ్ రూమ్ ఆవరణలో గొప్ప బహిరంగ సభ, ఆట, పాట మాట కార్యక్రమానికి జిల్లాలోని పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, వామపక్ష అభిమానులు, కార్మిక, వ్యవసాయ కార్మిక, రైతు, మహిళ, మైనార్టీ, దళిత, గిరిజన వర్గాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, అన్నివిధాల సహాయ, సహకారాలు అందించి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు టిసిహెచ్ చెన్నయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య, యర్రగొండపాలెం మండల కార్యదర్శి నక్కా తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : హెచ్ఎం పాడు మండల పోలీస్ స్టేషన్ నందు రికార్డులు తనిఖీ చేయటానికి డీఎస్పీ ఎం మహేశ్వరరావు సోమవారం రాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కనిగిరి సీఐ షేక్ ఖాజావలి ఆధ్వర్యంలో డీఎస్పీకి పోలీసులు వందనం చేసి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం డీఎస్పీ ఎం మహేశ్వరరావు రికార్డులను పరిశీలించి అనంతరం స్టేషన్ సిబ్బందితో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మరియు కోడిపందాలు,పేకాట లాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో సీఐ ఖాజావలి, హెచ్ఎంపాడు ఎస్సై కె.మాధవరావు,కనిగిరి ఎస్సై శ్రీరామ్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పంట కోత ప్రయోగాలతో బహుళ ప్రయోజనాలు

విశాలాంధ్ర - తాళ్లూరు: పంట కోత ప్రయోగాలతో బహుళ ప్రయోజ నాలు ముడిపడి ఉన్నాయని దర్శి ఏడీఏ బాలాజీ నాయక్ అన్నారు. మండలంలోని లక్కవరం, తూర్పుగంగవరం, నాగంబొట్ల పాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొని పంట కోత ప్రయోగాల ద్వారా వచ్చిన వివరాలను పరిశీలించారు. గణాంక శాఖకు వివరాలు అందిస్తామని, అందుకు అనుగుణంగా ఎగుమతులు, దిగుమతులు, ధరల స్థిరీకరణ, నియంత్రణలు ఉంటాయని అన్నారు. అకాల వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. వ్యవసాయాధికారి ప్రసాద రావు, ఆత్మ ఏటీఎం రామి రెడ్డి, వీఏఏ లు బార్గవి, వీరాంజనేయులు, సుమ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీలపై 27న వైసీపీ నిరసన ర్యాలీ

విశాలాంధ్ర- ఒంగోలు : అధికారంలోకి వచ్చి ఆరు నెలలు తిరగకుండానే కూటమి ప్రభుత్వం ప్రజలపై భారాల బాదుడు ప్రారంభించిందని వైసీపీ ఒంగోలు నియోజకవర్గం ఇంచార్జ్ చుండూరి రవిబాబు ధ్వజమెత్తారు. ఒంగోలు వైసీపీ జిల్లా కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చుండూరి రవిబాబు మాట్లాడుతూ చంద్రబాబు చెప్పేదొకటి చేసేదొకటని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కరెంటు చార్జీలు తగ్గిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి అరునెలాల్లోనే రూ.15,400 కోట్లు ప్రజలపై కరెంటు భారం మోపారని విమర్శించారు. కరెంటు చార్జీలకు వ్యతిరేకంగా 27న కలెక్టరెట్ నుండి విద్యుత్ శాఖ ఎస్ ఇ కార్యాలయం వరకు విద్యుత్ చార్జీలకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన చెపడతామని ఆయన తెలిపారు. గతంలో ఔరంగ జేబు జుట్టుపెంచితే పన్ను విధించేవారని అలాంటి పరిపాలనను చంద్రబాబు మరిపిస్తున్నారని అన్నారు. మాజీ రాష్ట్ర సహకార మార్కెటింగ్ శాఖల ప్రభుత్వ సలహాదారులు బత్తుల బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ కరెంటు చార్జీలు తగ్గించమని అడిగిన ప్రజలపై కాల్పులు జరిపించిన చరిత్ర చంద్రబాబుది అన్నారు .రాష్ట్ర రోడ్లపై కూడా టోల్ విధించడం తోపాటు అనేకరకాలైన పన్నులు విధిస్తూ ప్రజల తోలు వోలుస్తున్నారని అన్నారు. 27న జరిగే విద్యుత్ చార్జీల వ్యతిరేక కార్యక్రమంలో ప్రజలు రైతులు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీసెల్ జిల్లా అధ్యక్షులు బొట్ల సుబ్బారావు , హౌసింగ్ బోర్డ్ చిన్న, దామరాజు క్రాంతి కుమార్, కుట్టుబోయిన కోటి యాదవ్,జనార్ధన్,నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరసన కార్యక్రమం పోస్టర్లు నాయకులు ఆవిష్కరించారు.

క్రిస్మస్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర- ఒంగోలు : క్రిస్మస్ అంటే ఏసు ప్రభువును ఆరా ధించే రోజు. విశ్వవ్యాప్తంగా ప్రజలందరిలో ప్రేమ, సహనం, శాంతి, కరుణ కూడిన విశ్వాసపూ రితమైన, ఏసుక్రీస్తు చూపిన మార్గం మనం దరికీ అనుచరణీయం అని శిద్దా రాఘవరావు అన్నారు. క్రైస్తవ సోదర,సోదరీమణులు అందరూ కలిసి శాంతి, సామరస్యం కోసం ఏసు ప్రభువును భక్తిశ్రద్ధలతో ప్రార్థించాలని కోరారు. రాష్ట్ర ప్రజలు క్రిస్మస్ పండగ సంతోషంగా జరుపుకోవలని ఆకాంక్షించారు.

బూచేపల్లి క్రిస్మస్ శుభాకాంక్షలు

జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలను వైసీపీ జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి తెలిపారు. ప్రేమ,కరుణ,దయ,జాలి,క్షమా గుణములను ఖంట భూషణములుగా ధరించు కొని జన్మించడం ద్వారా సర్వ మానవాళికి యేసు క్రీస్తు జీవితం ఆదర్శప్రాయమని యేసు క్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పర్వదినాన్ని ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని కోరారు.

VASTU HOUSING FINANCE

వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్

యూనిట్ 203 & 204, 2 వ అంతస్తు, "ఏ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సేవ్రి (వెస్ట్), ముంబై 400015. మహారాష్ట్ర. సిఐఎన్ నం. : యు65922ఎంహెచ్2005పిఎల్‌సి272501

సెక్యూరిటైజేషన్ చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు

వీహెచ్ఎఫ్‌సిఎల్ నుండి పొందిన పరపతి సౌకర్యాల యొక్క వడ్డీని చెల్లించడంలో మరియు అసలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. అందుచేత సదరు పరపతి సౌకర్యాలు నిరర్థక ఆస్తులుగా మారాయని వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ ముంబైలోని దాని ప్రధాన కార్యాలయం ద్వారా ఈ క్రింది రుణగ్రహీతలు / హామీదారులు / తనఖాదారులకు నోటీసు జారీ చేయడమైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) కింద వారికి ఈ నోటీసులు జారీ చేయబడ్డాయి, అయితే అవి వారికి అందజేయబడక తిరిగి వచ్చినందున బహిరంగ నోటీసు మార్గంలో వారికి దీని గురించి తెలియజేయడమైనది.

రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు మరియు లోన్ ఎక్కౌంట్ నం.	సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి	తనఖాపెట్టబడిన ఆస్తి యొక్క వివరాలు
లింగారెడ్డి శివారెడ్డి (రుణగ్రహీత), లింగారెడ్డి శివలక్ష్మి (సహ-రుణగ్రహీత) HL0000000088426 LP0000000117895	22-నవంబరు-24/ తదుపరి వడ్డీ మరియు దానిపై చార్జిలతో 07-నవంబరు-24 నాటికి రూ. 1052862 /-	ఆంధ్రప్రదేశ్-523230, ప్రకాశం, కనిగిరి గ్రామం, కనిగిరి గ్రామ పంచాయతీ ఏరియా, ఇందిరా కాలనీ, వార్డ్ నం.09, పట్టా నం.254, తూర్పువైపు డోర్ నం.9689/ఎ2, సర్వే నెం.448, ఈ కింద సరిహద్దుల పరిధిలో మొత్తం ఏసి. 5-04 సెంట్ల నుండి 47.66 చదరపు గజాలు లేదా 39.86 చదరపు మీటర్ల విస్తీర్ణం. గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు 346.5 చదరపు అడుగులు. ఉత్తరం: నిలిశెట్టి కొండమ్మ స్థలం, దక్షిణం: ఐటెమ్ నం.2 యొక్క స్థలం, తూర్పు: కొప్పెనందం మల్లీశ్వర్ స్థలం, పడమర: దారి.

నోటీసు సర్వీసుకు ప్రత్యామ్నాయంగా ఈ చర్యలు తీసుకోబడును. ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజులలోపు మొత్తం బకాయిలు చెల్లించవలెనని పై రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు/లేదా వారి హామీదారులు (ఎక్కడైనా వర్తించే చోట)కు సూచించడమైనది. విఫలమైన పక్షంలో ఈ నోటీసు తేదీ నుంచి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి. దయచేసి పేర్కొన్న నోటీసు సెక్షన్ 13(13) ప్రకారం రుణగ్రహీతలకు/గ్యారంటీదారులకు/ తనఖా పెట్టిన ఆస్తిని విక్రయించరాదని/ లీజుకు ఇవ్వకూడదని/బదిలీ చేయరాదని తెలియజేసిందని తెలియజేయండి. చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం పైన పేర్కొన్న తనఖాపెట్టిన ఆస్తిని విక్రయించరాదని/ లీజుకు ఇవ్వకూడదని/బదిలీ చేయరాదని రుణగ్రహీతలకు/ హామీదారులకు/తనఖాదారులకు తెలియజేసినట్లు కూడా దయచేసి పేర్కొన్న నోటీసును భావించవలెను.

తేదీ: 25.12.2024
ప్రదేశము: ప్రకాశం

అధీకృత అధికారి,
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, అన్నాసలై, సైదాపేట్, చెన్నై-600 015, బ్రాంచ్ కార్యాలయం: 51/12-12-ఇ3, 2వ అంతస్తు, తిలక్‌నగర్, రెవిన్యూ కాలనీ, వార్డ్ నం.51, విద్యుత్ భవన్ ఎదుట, ఆంధ్రాబ్యాంక్ పైన, కర్నూలు-518002

డిమాండ్ నోటీసు

మీరు, క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు ఈ కింద వివరించినట్లుగా మీ యొక్క స్థిర ఆస్తి(లు)ని తనఖా పెట్టుట ద్వారా ఆస్తి సౌకర్యం(లు)పై హెచ్‌హెచ్ఎఫ్ఎల్ నుండి హోమ్‌లోన్/లోన్ వినియోగించుకున్నారు. ఈ మొత్తాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనారు; మీ రుణాలు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. బకాయి పడిన మొత్తాలను తిరిగి రాబట్టుకునేందుకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 కింద చివరిగా తెలిసిన మీ యొక్క చిరునామాలకు పంపిన డిమాండ్ నోటీసు అందజేయబడక తిరిగి పంపబడినది. అందుచేత ప్రత్యామ్నాయ సర్వీసుగా ఈ నోటీసులోని అంశాలను సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నిబంధనలు, 2002 నిబంధన 3(1)తో చదివే చట్టంలోని సెక్షన్ 13(2) కింద ఇచ్చట ప్రచురించబడుచున్నవి. రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, మొత్తం బకాయిలు, సెక్షన్ 13 (2) కింద పంపిన డిమాండ్ నోటీసు మరియు క్లెయిమ్ చేసిన మొత్తం మొదలైన వాటి వివరాలు ఈ కింద ఇవ్వబడ్డాయి :

వ. సం.	రుణగ్రహీత, సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/ రుణఖాతా నం./రుణ మొత్తం/బ్రాంచ్	ఎన్‌పీఏ తేదీ	డిమాండ్ నోటీసు తేదీ & బకాయి మొత్తం
1	1. శ్రీ కె. వెంకట కళ్యాణ రావు తండ్రి కె.నరసయ్య, ...రుణగ్రహీత, 2. శ్రీమతి కె. సుబ్బ లక్ష్మి భర్త వెంకట కళ్యాణ రావు, సహ-రుణగ్రహీత. ఇద్దరూ నివసించునది: ఆర్/ఓ డి.నం: 6-88, కంబాల పాడు (వి) పొదిలి (ఎం), ప్రకాశం జిల్లా, పిన్-523240. రెఫ్: అప్లికేషన్ నం.లు: AP/ONG/ONGL/A000000218.	05.11.2024	28/11/2024 & తేదీ :11/11/2024 నాటికి రూ.8,76,187/- (ఎనిమిది లక్షల డెబ్బైఆరు వేల నూట ఎనభైఏడు రూపాయలు
	ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు: - "ప్రకాశం జిల్లా, ఒంగోలు -ఆర్‌డి, పొదిలి -ఎస్‌డి, పొదిలి మండలం, మరియు పంచాయితీ ప్రాంతం, కంబాలపాడు గ్రామకంతం, ఎస్.నం:303/2, 242 చదరపు గజాల స్థలం, ఇందులో 225 చదరపు అడుగుల ఆర్‌సిసి భవనం , డోర్ నెం: 6-28, అసెస్‌మెంట్ నెం:1191007429, ఆర్‌సిసి ఇల్లు మరియు స్థలం. సరిహద్దులు:- తూర్పు: పంచాయతీ రోడ్డు, పశ్చిమం: ఇరిపోతు చిన్న కోటయ్య ఇల్లు, ఉత్తరం: రత్నం నరసయ్య, దక్షిణం: ఇజిమని పెద్దచెన్నయ్య ఇల్లు ఈ సరిహద్దుల్లో 242 చదరపు గజాల స్థలంలో అన్ని ఫిక్చర్లు మరియు అనుభవ హక్కులతో 225 చదరపు అడుగుల ఆర్‌సిసి భవనం."		
2	1. శ్రీ మేడిది సుబ్బయ్య తండ్రి ఎం.లక్ష్మి నారాయణ, ...రుణగ్రహీత. ఆర్/ఓ డి.నం: 4-151బి, ఎంపిపిఎస్ స్కూల్ దగ్గర యెట్టి మాలపల్లి, జరుగుమిల్లి (వి&ఎం) ప్రకాశం జిల్లా, పిన్-523274. 2. శ్రీమతి మేడిది కొండమ్మ భర్త మేడిది సుబ్బయ్య, ...సహ-రుణగ్రహీత. ఆర్/ఓ డి.నం: 4-151బి, ఎంపిపిఎస్ స్కూల్ దగ్గర యెట్టి మాలపల్లి, జరుగుమిల్లి (ఎం) ప్రకాశం జిల్లా, పిన్-523274. రెఫ్: అప్లికేషన్ నం.లు: AP/ONG/ONGL/A000000357	05.11.2024	28/11/2024 & తేదీ :11/11/2024 నాటికి రూ.10,83,625/- (పది లక్షల ఎనభైమూడు వేల ఆరువందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే)
	ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు: - "ప్రకాశం జిల్లా, సింగరాయకొండ-ఎస్‌డి, జరుగుమల్లి రెవెన్యూ మండలం, జరుగుమిల్లి గ్రామం మరియు పంచాయితీ, వార్డు నెం: 4, డోర్ నెం: 1-151బి, జరుగుమిల్లి గ్రామం, ఎస్.నం:330, 193.6 చదరపు గజాల స్థలం. సరిహద్దులు :- తూర్పు: రోడ్డు, పశ్చిమం: మేడిద ప్రకాశం ఇంటి స్థలం, ఉత్తరం: మేడిద అంకయ్య ఇంటి స్థలం, దక్షిణం: రాచూరి వెంకటస్వామి నివాస స్థలం. ఈ సరిహద్దుల్లో 193.6 చ.గ.ల విస్తీర్ణంలో 193.6 చ.గ.లు లేదా 162.624 చ.మీ.ల స్థలం. ఇందులో అన్ని ఫిక్చర్లు మరియు అనుభవ హక్కులతో 550 చదరపు అడుగుల ఆర్‌సిసి భవనం."		
3	1. శ్రీ పొలిచెర్ల యర్ర నరసయ్య తండ్రి పి.ఇస్సాక్, ...రుణగ్రహీత. 2.శ్రీమతి పొలిచెర్ల యర్రమ్మ భర్త పి.ఇస్సాక్, ...సహ-రుణగ్రహీత. ఇద్దరి నివాసం: ఆర్/ఓ హెచ్.నం :2-39, వల్లాయపాలెం (వి), మర్రిపూడి (ఎం), ప్రకాశం జిల్లా, పిన్‌కోడ్: 523240. రెఫ్: అప్లికేషన్ నం.లు: AP/ONG/ONGL/A000000220.	05.10.2024	13/11/2024 & తేదీ :12/11/2024 నాటికి రూ.9,30,618/- (తొమ్మిది లక్షల ముప్పై వేల ఆరువందల పద్దెనిమిది రూపాయలు మాత్రమే)
	ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు: - "ప్రకాశం జిల్లా, ఒంగోలు ఆర్.డి, పొదిలి ఎస్.డి, మర్రిపూడి మండలం, వల్లాయపాలెం గ్రామం, మరియు పంచాయతీ, వల్లాయపాలెం గ్రామకంతం ఎస్. నం: 36/1. 242 చ.గ.ల విస్తీర్ణంలో ఉన్న స్థలం. సరిహద్దులు: తూర్పు: దరి, పడమర: రోడ్డు, ఉత్తరం: పొలిచెర్ల యెల్లమ్మ స్థలం, దక్షిణం: రోడ్డు. ఈ సరిహద్దుల్లో అన్ని దారి మరియు అనుభవ హక్కులతో 242 చదరపు గజాల స్థలం."		
4	1. శ్రీ పొట్లూరి బాలయేసు తండ్రి చిన్న సుబ్బయ్య ...రుణగ్రహీత. 2. శ్రీమతి పొట్లూరి సుజాత భర్త పొట్లూరి బాల యేసు,... ...సహ-రుణగ్రహీత. ఇద్దరూ నివసించునది: ఆర్/ఓ హెచ్.నం: :గంగదేవి పల్లి, గుడిపాడు, ప్రకాశం జిల్లా, పిన్-523305. రెఫ్: అప్లికేషన్ నం.లు: AP/ONG/ONGL/A000000202.	05.11.2024	28/11/2024 & తేదీ :11/11/2024 నాటికి రూ.4,95,365/- (నాలుగు లక్షల తొంభై ఐదు వేల మూడు వందల అరవై ఐదు రూపాయలు మాత్రమే)
	ఆసక్తి సృష్టించబడిన హామీగా పెట్టిన ఆస్తి వివరాలు: - "ప్రకాశం జిల్లా, మార్కాపురం -ఆర్‌డి, దర్శి -ఎస్‌ఆర్‌డి, దొనకొండ మండలం, -హెచ్/ఓ గుడిపాడు గంగదేవిపల్లి గ్రామం మరియు పంచాయతీ గుడిపాడు గ్రామ డోర్ నెం: 361-2, అసెస్‌మెంట్ నెం: 326, డోర్ నెం: 3- 13, ఇల్లు మరియు స్థలం. సరిహద్దులు: తూర్పు: పొట్లూరి జకరయ్య ఇల్లు, పశ్చిమం: పంచాయతీ రోడ్డు ఉత్తరం: పొట్లూరి సుబ్బయ్య ఇల్లు, దక్షిణం: పంచాయతీ రోడ్డు. ఈ సరిహద్దుల్లో 146.66 చదరపు గజాలు లేదా 122.62 చ.మీ.ల విస్తీర్ణం. ఇందులో అన్ని ఫిక్చర్లు మరియు అనుభవ హక్కులతో 385 చదరపు అడుగుల ఆర్‌సిసి భవనం."		

చట్టంలోని సెక్షన్ 13(2) కింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలో మొత్తం బాకీ చెల్లించవలసిందిగా పై రుణగ్రహీత/లుకు సూచించడమైనది. విఫలమైన పక్షంలో సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నిబంధనల ప్రకారం పైన ప్రస్తావించిన 13 (2) సెక్షన్ కింద జారీ చేసిన నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు ముగిసిన పిమ్మట తదుపరి చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.

తేదీ : 24.12.2024, ప్రదేశము : ప్రకాశం

సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : భూ సమస్యల పరిష్కారం చేయటానికే రెవెన్యూ సదస్సులని తహసీల్దార్ వేమూరి ఆదిలక్ష్మి అన్నారు. మండలంలోని గురువారెడ్డి పాలెం గ్రామంలో మంగళవారం జరిగిన రెవెన్యూ సదస్సుకు ఎనిమిది అర్జీలు రైతులు నుండి దాఖలైయి పట్టాదారు పాస్ పుస్తకాలు, సర్వే కొలతలు సంబంధించి అర్జీలు లభించాయి. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ పి రామ్ తేజ వీఆర్వోలు పి రామాంజనేయులు శ్రీనివాసులు గ్రామ టిడిపి అధ్యక్షులు ఎన్. సుబ్బారెడ్డి సర్వేయర్ శివ మోహన్ కంప్యూటర్ ఆపరేటర్ ఐ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదు చేసుకోండి

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని చింతలపల్లి, రాజుపాలెం గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారిని కే రాజశ్రీ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని మాట్లాడుతూ రబీలో 2024-25కు సంబంధించి ఈ పంట నమోదు కార్యక్రమం జరుగుతుందని కావున రైతులు అందరు తప్పనిసరిగా రవి సీజన్లో వేసిన ప్రతి ఒక్క పంటను నమోదు చేయించుకోవాలని ఆమె తెలిపారు. ఈ పంట నమోదు చేయించుకోవడం వలన అతివృష్టి మరియు అనావృష్టి వచ్చినప్పుడు నష్టపోయిన పంటలకు ప్రభుత్వం ద్వారా అందించే నష్టపరిహారం పంటల భీమా మద్దతు ధర మరియు సున్నా వడ్డీ తదితర ప్రభుత్వ సలహా అంటే తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సహాయకులు హరిబాబు, హనుమంత రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్

విశాలాంధ్ర-సంతనూతలపాడు: ఏసుక్రీస్తు బోధనలు అందరు పాటించాలని పాస్టర్ సబ్ జనార్ధన్ అన్నారు. స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయం నందు మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. పాస్టర్ బి జనార్ధన్ ప్రత్యేక ప్రార్ధనలు చేసారు. ఈ వేడుకలో సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాసరావు కేక్ కట్ చేసి పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంటు రామకృష్ణ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సెయింట్ మార్స్లో క్రిస్మస్

విశాలాంధ్ర-పామూరు : స్థానిక సెయింట్ మార్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు మంగళవారం ప్రారంభమైనవి. పాఠశాల అధినేత యం. జయకుమార్ కేక్ కట్ చేసి వేడుకలను మొదలుపెట్టారు. విద్యార్థులు యేసుక్రీస్తు, క్రిస్మస్ తాత వేషధారణతో అలరించారు. ఉపాధ్యాయులు యేసు జననం తెలియజేసే పశు పులపాకను అత్యద్భుతంగా తీర్చిదిద్దారు. జయకుమార్ మాట్లాడుతూ యేసు పుట్టుకతోనే నూతన శకం ప్రారంభమైనదని,ఆయన సర్వవ్యాపకుడని ప్రజల కోసం ప్రాణాలను త్యాగం చేసి పునరుజ్జీవనం అయిన యేసు మానవ అవతారంలో భూమిపైకి వచ్చిన దేవుడని, మనమందరం ఆయన బిడ్డలం అని, తెలియజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల అధినేత జయ కుమార్ సతీమణి ఎలిజబెత్ రాణి కుటుంబ సభ్యులు, మోహన్ రావు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రేమ, శాంతికి ప్రతీక క్రిస్మస్ పర్వదినం

విశాలాంధ్ర-దర్శి : సమాజంలో ప్రతిఒక్కరు కూడా ప్రేమ, శాంతి, సమభావనలను నింపుకోవాలని, క్రిస్మస్ పర్వదినం సందేశం అదే అని పిలుపునిచ్చారు. దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ క్రిస్మస్ సందర్భంగా దర్శి నియోజకవర్గ, రాష్ట్ర ప్రజలందరికీ క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలియజేసారు. భవిష్యత్తుపై ఆశలతో, కొత్త సంకల్పాలతో కూడా రానున్న కొత్త ఏడాదిని స్వాగతించాలని కోరారు. మంగళవారం ఈ మేరకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు లక్ష్మీ. రాష్ట్ర ప్రజలంతా మనమంతా ఒక కుటుంబం అనే భావనతో శాంతి, సామరస్యాలతో కలసి ఉండి, ఒకరికొకరు సహాయ పడుతూ కలసి పురోగమించాలని ఆకాంక్షించారు. క్రిస్మస్ అనేది ఇతరులకు సహాయం చేయడానికి ఆ భగవంతుడు ఇచ్చిన ఒక మంచి అవకాశం అని కూడా గుర్తు పెట్టుకోవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పంగా పెట్టుకున్న స్వర్ణాంధ్రప్రదేశ్ స్వప్నం నెరవేరాలంటే ఆర్థికంగా కలిమి, మానసికంగా ఆనందం, శారీరకంగా ఆరోగ్యం, అన్నీ మెండుగా ఉండాలని, ప్రజలందరికీ వాటిని ప్రసాదించమని ఈ క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ఏసుని వేడుకుంటానని అన్నారు.

ప్రజలకు కదిరి క్రిస్మస్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవులందరికీ మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు శుభాకాంక్షలు తెలిపారు. కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం.. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని కదిరి బాబురావు పేర్కొన్నారు. తద్వారా, మానవాళిని సత్యపథం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారని చెప్పారు. క్రీస్తు బోధనలు మనుషులందరినీ ఎప్పటికీ సన్మార్గంలో నడిపిస్తాయని పేర్కొన్నారు.

ప్రజలకు క్రిస్టమస్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని క్రిస్టియన్ సోదరీ సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలను టిడిపి మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఈ క్రిస్మస్‌ని జరుపుకునే సోదరీ సోదరీమణులు ఆయు ఆరోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ప్రజలందరికీ ఏసుక్రీస్తు ఆశీస్సులు కలగాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభువు మార్గం ఏకైక మార్గమని ఆయన సూచించారు.

వైసీపీ క్రిస్మస్ శుభాకాంక్షలు

క్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పర్వదినాన్ని ప్రజలంతా సుఖసంతోషాలతో జరుపుకోవాలని కనిగిరి నియోజకవర్గ వైసిపి ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం ఆకాంక్షించారు. నియోజకవర్గ క్రైస్తవ సోదర, సోదరీమణులందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలి : ఏవీ రమణా రెడ్డి

విశాలాంధ్ర - తాళ్లూరు: విద్యార్థులు ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చెయ్యాలని శ్రీ సరస్వతి విద్యా సంస్థల చైర్మన్ ఏవీ రమణా రెడ్డి అన్నారు. తాళ్లూరు సరస్వతి హై స్కూల్‌లో మంగళవారం వార్షికోత్సవ, క్రీడా సంబరాలు-24 కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న చైర్మన్ ఏవీ రమణా రెడ్డి, పద్మజ దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చైర్మన్ ఏవీ రమణారెడ్డి మాట్లాడుతూ .....చదువులతో పాటు క్రీడలు విద్యార్థులకు ముఖ్యమని అన్నారు. క్రీడా స్ఫూర్తిని నింపటం కోసం విద్యాసంస్థల్లో గత మూడు రోజుల నుండి క్రీడలు నిర్వహించినట్లు తెలిపారు. ముందుగా సరస్వతి విద్యాసంస్థల డైరెక్టర్ ఏజీ శంకర్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ గణేష్ రెడ్డి, శంకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీరామ మూర్తి, వెంకట రత్నం, వెంకా రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాళ్లదాడి ఘటనపై కేసులు నమోదు : ఎస్ఐ

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని తాటిచెర్ల పంచాయతీ ముత్తరాసుపల్లె గ్రామంలో ఆదివారం సాయంత్రం ఇరు వర్గాల పరస్పరం రాళ్లతో దాడులు చేసుకున్న ఘటనలపై కేసులు నమోదు చేశామని కొమరోలు ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్ తెలిపారు. ముత్తరాసుపల్లె గ్రామంలో ఆదివారం సాయంత్రం ఆ గ్రామానికి చెందిన గుమ్మల గోపి పొలానికి వెళ్లే నిర్మాణంలో ఉన్న సిమెంట్ రోడ్డు మీదుగా తన ట్రాక్టర్‌తో తిరిగి వస్తుండగా గ్రామం వెలుపల ప్రత్యర్థి వర్గానికి చెందిన తన మోటార్ బైకును అడ్డంగా పెట్టాడని ఆ మేరకు బైక్ తొలగించాల్సిందిగా కోరగా అతనితోపాటు కొందరు గోపి పై రాళ్లతో దాడికి పాల్పడ్డారు. ఆ సందర్భంగా తెలుగుదేశం, వైఎస్ఆర్‌సిపి పార్టీకి చెందిన కార్యకర్తలు పరస్పరం రాళ్ల దాడులు చేసుకున్నారు. ఆ ఘర్షణలో వైసీపీకి చెందిన గుమ్మల గోపి, చిన్న శేఖర్, అతని భార్య లక్ష్మి బంధువులు మహాలక్ష్మిలకు గాయాలయ్యాయి. వైసిపి కార్యకర్తలు చేసిన దాడిలో తెలుగుదేశం పార్టీకి చెందిన వెంకటేశ్వర్లు, అతని భార్య మహేశ్వరికి తదితరులకు గాయాలయ్యాయి. గాయపడిన ఇరు వర్గాల వారిని 108 వాహనంలో గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని గిద్దలూరు పోలీసులు క్షతగాత్రుల నుంచి సమాచారం రికార్డు చేసి తమకు పంపించగా తాము ఇరువర్గాలపై కొమరోలు ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్ తెలిపారు. వైఎస్ఆర్‌సిపి చెందిన ఇచ్చిన ఫిర్యాదు మేరకు టిడిపికి చెందిన వెంకటేశ్వర్ల తో పాటు మరో 13 మందిపై కేసు నమోదు చేశామని, అలాగే వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు వైసిపి కి చెందిన గుమ్మల. గోపి తో పాటు 19 మంది పై కేసులు నమోదు చేసి దర్యాప్తు ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్ తెలిపారు.

వైసీపీ కార్యకర్త వేసపోగు మృతి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని నల్లగండ్ల పంచాయతీ నందు ఎస్సీ కాలనీకి చెందిన వైసీపీ కార్యకర్త వేశపోగు మత్తయ్య హార్ట్ ఎటాక్ తో మృతి చెందడం జరిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న కనిగిరి నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని మత్తయ్య పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యక్కంటి శ్రీనివాసులురెడ్డి, తిమ్మారెడ్డిపల్లి వైసీపీ ఇంచార్జ్ కస్తాల బాలాజీ,సర్పంచ్ బత్తుల శ్రీనివాసులురెడ్డి, మాజీ సర్పంచ్ గొట్టిపల్ల శీను, ఆదినారా యణరెడ్డి, మండల గురు ప్రసాద్,పల్నాటి భాస్కర్ రెడ్డి,సర్పంచ్ స్వర్ణ ఏడుకొండలురెడ్డి పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సు

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని కే అగ్రహారం గ్రామం నందు మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ పుల్లారావు రైతుల నుంచి పలు సమస్యలపై అర్జీలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలోని భూ సమస్యలతో పాటు కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలు వన్ బీలు అడంగులు పొందడానికి రెవెన్యూ సదస్సులు ఉపయోగపడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నరసయ్య గ్రామ సర్పంచ్ షేక్ చిన్న మస్తాన్ మండల సిబ్బంది పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలపై అవగాహన

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి ప్రొహిబిషన్ ఎక్సైజెస్పై సుకన్య ఎక్సైజ్ సబ్ కానిస్టేబుల్ నగేష్ వారి సిబ్బంది కలిసి చీమకుర్తి మండలంలోని ఎల్లయ్య నగర్ గ్రానైట్ ఫ్యాక్టరీలో పనిచేసే, నివాసం ఉండే వర్కర్స్‌కు మాదకద్రవ్యాల వినియోగం వాటి వలన కలిగే దుష్ప్రభావాలను వివరించడం జరిగింది. అంతేకాకుండా మాదకద్రవ్యాలను ఎవరైనా సేవించినట్లు గాని, అమ్మినట్లు గాని తెలిసినట్లయితే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సచివాలయంలో ఆధార్ సెంటర్

విశాలాంధ్ర-చీమకుర్తి : చీమకుర్తి పురపాలక సంఘం పరిధిలో విద్యానగర్ సచివాలయం నందు ఆధార్ సెంటర్ ప్రారంభించినట్లు పురపాలక సంఘ కమిషనర్ వై. రామకృష్ణ తెలియజేశారు. కావున పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని నియోగించవలసిందిగా కోరారు.

ప్రజలకు మంత్రులు, నేతలు క్రిస్మస్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర - బాపట్ల : క్రిస్మస్ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి,జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్,రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్,బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్,ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ,జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి మంగళవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు.జిల్లా ప్రజలకు ఆ క్రీస్తు ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వారు కోరారు.

ఘనంగా సెమి క్రిస్మస్ వేడుక

విశాలాంధ్ర - కర్లపాలెం : మండల పరిధిలోని పేరలి గ్రామా పంచాయతీ మల్లెలవారిపాలెంలో సెమీ క్రిస్మస్ వేడుకలను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ అధ్వర్యమలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దైవజనులు సోమయ్య మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రేమ దయను ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని అందరూ సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమం కాండిల్ లైట్ సర్వీస్, బాణసంచ వెలుగులతో ప్రతేక్య ఆకర్షణగా నిలిచింది.అనతరం క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు,సంఘస్తులు, మహిళలు,యూత్,చిన్నారులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : క్రీస్తు మార్గాన్ని అనుసరించే సోదరులు, సోదరీమణులు అందరికీ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదె మధుసూదన రెడ్డి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవ సోదరులు అందరికీ ప్రేమ పూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ప్రేమ, సద్భావన, శాంతి, క్షమాగుణం అనేవి యేసుక్రీస్తు మానవాళికి అందించిన సుగుణాలు, లోకరక్షకుడైన యేసుక్రీస్తు జన్మించిన రోజును క్రిస్మస్ పర్వదినంగా ప్రపంచ వ్యాప్తంగా ప్రేమ అభిమానాలతో జరుపుకుంటా మన్నారు.యేసుక్రీస్తు ప్రపంచ సర్వమత శాంతి స్థాపన కొరకు పుట్టిన మహనీయుడు,గొప్ప శాంతిదూత ఈ క్రిస్మస్ మానవాళి జీవితాల్లో ప్రేమ శాంతి నింపాలని గాదె మధుసూదన రెడ్డి కోరారు.

ప్రేమ దయ శాంతికి మార్గదర్శి ఏసుక్రీస్తు

విశాలాంధ్ర - మార్టూరు : ప్రేమ దయ శాంతికి ఏసుక్రీస్తు మార్గదర్శి అని ప్రభువు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు.ఈ మేరకు ఆయన క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం,త్యాగం ఇవన్నీ మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలన్నారు.క్రీస్తు బోధనలు మానవులను సన్మార్గంలో నడిపిస్తాయని పేర్కొన్నారు. క్రీస్తు బోధనలు అందరికీ అనుసరణీయమన్నారు. ఏసుక్రీస్తు ప్రంపంచ సర్వమత శాంతి స్థాపన కొరకు పుట్టిన మహనీయుడు,గొప్ప శాంతి దూత అని పేర్కొన్నారు.క్రిస్మస్ పండుగ శుభ సందర్భంగా అందరికీ శాంతి,సౌభాగ్యాలు చేకూరాలన్నారు.

అమిత్ షాపై చర్యలు తీసుకోవాలని వినతి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్‌ను పార్లమెంటులో అవమానించిన కేంద్రమంత్రి అమిత్ షాపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బహుజన సమాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు బీ.పరంజ్యోతి మంగళవారం ఉదయం బాపట్ల జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పరంజ్యోతి మాట్లాడుతూ ఓటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న సీఎం చంద్రబాబు అమిత్ షా వ్యాఖ్యలను సమర్థిస్తారా లేక బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షాన నిలచి బి.ఆర్ అంబేద్కర్‌కు జరిగిన అవమానంపై ప్రశ్నిస్తారా,మీరు ఎవరు పక్షాన నిలుస్తారో తేల్చుకోండి అంటూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ప్రశ్నించారు.నిన్నటి వరకు మోదీ, అమిత్ షాలకు సేవ చేసిన మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి విజయవాడలో ఎత్తైన అంబేద్కర్ విగ్రహం నిర్మించింది బడుగు బలహీన వర్గాల కోసమే అయితే,అమీషాను జగన్మోహన్‌రెడ్డి ఎందుకు ప్రశ్నించడం లేదనీ నిలదీశారు. భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి పార్లమెంట్‌లో ప్రవేశించిన అమిత్ షా రాజ్యాంగ నిర్మాత బి.ఆర్ అంబేద్కర్‌ను పార్లమెంట్‌లో అవమానించినందుకు పార్లమెంట్ వేదికగా భారతజాతికి క్షమాపణ చెప్పి తన పార్లమెంటు సభ్యత్వానికి రాజీనామా చేయాలని బహుజన సమాజ్‌పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డొక్కా జగన్ మోహనరావు,జిల్లా అధ్యక్షులు కాగిత కోటీశ్వరావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మేకల ప్రసాద్,విసికె పార్టీ జిల్లా అధ్యక్షులు రేగులగడ్డ చంద్రశేఖర్,చిర్ర భగత్ సింగ్ ఇంచార్జ్,చిట్టి మాల సంగీతరావు,జిల్లా ఇంచార్జ్,పొంగులూరు వెంకయ్య జిల్లా ఇన్చార్జి,చీరాల నియోజకవర్గ ఇన్చార్జ్ కాటి మార్క్,గొర్రెపాటి రవికుమార్,రేపల్లె నియోజకవర్గం ఇంచార్జ్ డొక్కా శీను బాబు,బాపట్ల నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ గుదే రాజారావు,బీసీ నాయకులు యు.మురళి,శ్రీనివాస్,టి.వెంకయ్య,డి.శ్రీనివాస్,పాస్టర్ డి.డానియల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి బీఆర్కే చొరవ

విశాలాంధ్ర - నిజాంపట్నం : నిజాంపట్నం పంచాయతీ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారానికి టీడీపీ సీనియర్ నాయకులు,రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు.టీడీపీ నేత అనగాని శివప్రసాద్ ఆదేశాల మేరకు మంగళవారం నిజాంపట్నం గ్రామంలోని ఈద్గానగర్‌ను అయన సందర్శించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.తమ బజార్‌లోని విధిలో ఎక్కడికి అక్కడ మట్టి పేరుకుపోయి ఎత్తు పల్లాలుగా ఉండడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంటుందన్నారు.స్పందించిన అయన నిజాంపట్నం పంచాయతీ కార్యదర్శి మోడి శ్రీనివాసరావుతో మాట్లాడుతూ జెసీబీని పంపించి వీధిలో ఎత్తు పల్లాలుగా ఉన్న ప్రదేశాలను లెవెలింగ్ చేయించాలని చెప్పారు. అలాగే నూతన సీసీ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని బొమ్మిడి రామకృష్ణ హామీ ఇచ్చారు.దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ బొమ్మిడి రామకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.నిజాంపట్నం పంచాయతీ పరిధిలో ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజలు తన దృష్టికి తీసుకువస్తే మంత్రి అనగాని సత్యప్రసాద్,టీడీపీ నేత అనగాని శివప్రసాద్ సారథ్యంలో ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.అయన వెంట పంచాయతీ కార్యదర్శి మోడి శ్రీనివాసరావు,టీడీపీ సీనియర్ మైనార్టీ నాయకులు ఖాదర్ బాబు,ఇమ్రాన్ ఖాన్,నరసింహమూర్తి, స్థానికులు పాల్గొన్నారు

వరికోతలు వాయిదా వేసుకోవాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : అధిక వర్షాలు పడతాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేయడంతో రైతులు అప్రమత్తంగా ఉండి వరికోతలు వాయిదా వేసుకోవాలని చీరాల మండల వ్యవసాయ అధికారి ఐ.సుమతి అన్నారు.మండలంలోని దేవాంగపురి, సాల్మన్ సెంటర్, తోటవారిపాలెం, వాడరేవు గ్రామ పంచాయితీలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.శాస్త్రవేత్తలతో కలిసి వరి,మొక్కజొన్న పంట పొలాలను క్షేత్ర సందర్శన చేశారు.ఈ సందర్భంగా అగ్గి తెగులు,ఎండు తెగులు,వేరు పురుగు,కత్తెర పురుగుల నివారణ చర్యలు తెలిపి సస్యరక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళీధర్ నాయక్,అక్తర్ హుస్సేన్,వ్యవసాయ సహాయకులు రమ్య, బత్షేబా, ప్రసన్న కుమారి, రమేష్,పశు సంవర్దక శాఖ సిబ్బంది సాయి కుమార్,అశ్విని, రమేష్,రైతులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించండి

విశాలాంధ్ర - పర్చూరు : రైతులు వరి ధాన్యాన్ని ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే అమ్మాలని సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్. మోహనరావు తెలిపారు. మండలంలోని చెరు కూరు గ్రామంలో మంగళవారం రైతు సేవా కేంద్రం వద్ద పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ వరి పండించిన రైతులు 17 శాతంలోపు ఉండే విధంగా చూడాలని తెలిపారు.75 కేజీల బస్తా ధర రూ. 1740 ప్రభుత్వం అందిస్తుందని,దానిని రైతులు ఖాతాల్లో 48 గంటల్లో జమ చేస్తుందని, గన్ని బ్యాగులు, హమాలి ప్రయాణ ఖర్చులు ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. దళారులను నమ్మి పంట ఉత్పత్తులను అమ్ముకోరాదని తెలిపారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామ్మోహన్ రెడ్డి,డిసిఎంఎస్ టెక్నికల్ అసిస్టెంట్ మహేష్ గుప్తా, వీఏఏ నాగబాబు,మాజీ జడ్పిటిసి దాసరి ఉషారాణి,రైతులు ఉన్నారు.

ఎన్ఆర్ఈజీఎస్‌తో ఉపాధి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతంలో ఎందరికో ఉపాధి లభిస్తుందని ప్రాజెక్టు డైరెక్టర్ ఎన్.విజయలక్ష్మి అన్నారు. మంగళవారం ఉపాధి హామీ పథకంలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆగస్టు నెలలో 17 విడత సామాజిక తనిఖీ నిర్వహించడం జరిగిందన్నారు. దానికి సంబంధించి ప్రజా వేదికను మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు వీలైనన్ని ఎక్కువ పని దినాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. 23-24 సంవత్సరం రూ.7 కోట్ల 90 లక్షలు చెల్లించడం జరిగిందన్నారు. ఉపాధి హామీ పథకంలో ఎలాంటి అవకతవకలు లేకుండా చూసుకోవలసిన బాధ్యత ఫీల్డ్ అసిస్టెంట్లుపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ సుభాని,ఎస్ఆర్పి ఏ.చిరంజీవి,డిఆర్పిలు ఇంజనీరింగ్ కన్సల్టెంట్లు ఏ. మాలతి.డి.అరుణ,పి.ఆర్.ఏ.ఈ ఫిరోజ్,ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

అగ్నిగుండాలకు సతీ వియోగం

విశాలాంధ్ర - పర్చూరు : టీడీపీ పట్టణ అధ్యక్షుడు అగ్నిగుండాల వెంకట కృష్ణారావు భార్య శ్రీలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందినది. మృతురాలు పర్చూరు పంచాయతీ 14వ వార్డు ప్రాదేశిక సభ్యురాలుగా ఉన్నారు.ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మృతురాలికి నివాళులర్పించి పార్టీకి తీరనిలోటని, కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

సాంబశివరావు సేవలు అభినందనీయం

విశాలాంధ్ర - వేమూరు : డెల్టా రైలు వేమూరులో హాల్ట్ కోసం విశేష కృషి చేసిన తట్టవర్తి సాంబ శివరావు సేవలు అభినందనీ యమని మాజీ ఎంపీపీ బొలిశెట్టి ప్రభాకర్ రావు కొనియాడారు. సోమవారం రాత్రి సికింద్రాబాద్ నుంచి రేపల్లె వెళ్లే డెల్టా రైలు నిలుపుదల సందర్భంగా రైలు సిబ్బందికి, ప్రయాణికులకు స్వీట్లు పంపిణీ చేశారు. గత ఐదేళ్లుగా డెల్టా రైలు వేమూరులో హాల్ట్ ఎత్తివేయడంతో ఈ ప్రాంత ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురయ్యారని, ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రైల్వే ప్రయాణికుల సంఘం తరపున తట్టవర్తి సాంబశివరావు ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు అందించి వేమూరులో డెల్టా రైలు నిలుపుదల చేసే విధంగా కృషి చేశారన్నారు. సాంబశివరావు సేవా నిరతిని అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా సాంబశివరావును సత్కరించారు.కార్యక్రమంలో కొల్లిపర శ్రీరామ్ మూర్తి,ఆర్యవైశ్య సంఘం నాయకులు నంబూరు గాంధీ,తాళ్లూరు శ్రీనివాసరావు,అనే శ్రీనివాసరావు,గుమ్మడి వీరబాబు, గోనుగుంట్ల మురళి, చంద్రశేఖర రావు తదితరులు ఉన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - అద్దంకి : తుపాన్‌పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి కొర్రపాటి వెంకటకృష్ణ సూచించారు. మంగళవారం పేరాయపాలెం,మోదేపల్లి గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఏవో మాట్లాడుతూ ఈనెల 26 వరకు తుఫాను ప్రభావంతో వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. వరి పంట కోత దశలో ఉన్నందున పొలంలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని రైతులకు సూచించారు. రెండు రోజులపాటు వరి కోతలు కోయవద్దని తెలిపారు. రబీలో సాగు చేసిన వరికి ఈనెల 31వ తేదీలోపు పంటల భీమా చేయించుకోవాలన్నారు. బ్యాంకులలో రుణం తీసుకున్న రైతులు బ్యాంక్ అధికారులను కలిసి భీమా చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి దీప్తి,గ్రామ వ్యవసాయ సహాయకులు దుర్గారావు పాల్గొన్నారు.

ఓటర్ల ఫిర్యాదులపై బూత్ లెవెల్ అధికారులతో సమీక్ష

విశాలాంధ్ర - బాపట్ల : రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ప్రకాశం, బాపట్ల, పల్నాడు, గుంటూరు జిల్లాల ఓటర్ల జాబితా పరిశీలకులు సూర్య కుమారి మంగళవారం బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఓటర్ల క్లెయిమ్స్‌పై బూత్ లెవెల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈకార్యక్రమంలో బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, కె.ఆర్.సి డెప్యూటీవ్ కలెక్టర్ లవన్న, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఉమా, తహసీల్దార్ షాలీమా పాల్గొన్నారు.

ప్రజలకు ఎమ్మెల్యే వేగేశన క్రిస్మస్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల జిల్లాలో ఉన్న క్రైస్తవ సోదర సోదరీమణులు ఆనందోత్సాహాలతో క్రిస్మస్ పండుగని జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ బాపట్ల ఎమ్మెల్యే వేగేశన సరేంద్రవర్మ నియోజకవర్గ ప్రజలకు ఒక ప్రకటనలో క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు ప్రపంచ సర్వమత శాంతి స్థాపన కొరకు పుట్టిన మహనీయుడు,గొప్ప శాంతి దూత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

కమిషనర్ అభివృద్ధి పనుల పరిశీలన

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని అనేక వార్డులలో మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి పర్యటించారు. బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని 8వ వార్డు మల్లికార్జున బృందావన స్మశాన వాటిక అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం 3వ వార్డు హిందూ స్మశాన వాటిక దహనశాల అభివృద్ధి పనులను పరిశీలించి సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకొని కొన్ని సూచనలు చేశారు.సూర్యలంక రోడ్డులోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించి అక్కడికి వచ్చిన ప్రజలను అడిగి ఆహార నాణ్యతను గురించి కల్పించిన సౌకర్యాలను గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.క్యాంటీన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. అనంతరం జమ్ములపాలెం రోడ్‌లోని మునిసిపల్ డంపింగ్ యార్డ్‌ను పరిశీలించి బయో మైనింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు. సానిటరీ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వం నమోదు చేసుకోవాలి : బొమ్మిడి

విశాలాంధ్ర - నిజాంపట్నం : టీడీపీ కార్యకర్తలు,అభిమానులు,ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా టీడీపీ సభ్యత్వం నమోదు చేసుకోవాలని టీడీపీ సీనియర్ నాయకులు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ కోరారు. నిజాంపట్నంలోని నాయి బ్రాహ్మణ కాలనీలో జరుగుతున్న టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంగళవారం బొమ్మిడి రామకృష్ణ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మంత్రి అనగాని సత్యప్రసాద్,టీడీపీనేత అనగాని శివప్రసాద్ ఆదేశాల మేరకు నిజాంపట్నం పంచాయతీ పరిధిలో టీడీపీ సభ్యత్వం నమోదు చేస్తున్నట్లు తెలిపారు.నాయి బ్రాహ్మణ కాలనీవాసులు తాము టీడీపీ సభ్యత్వం నమోదు చేసుకుంటామని ముందుకు రావడం అభినందనీయమన్నారు. టీడీపీ సభ్యత్వం నమోదు చేసుకున్న వారికి వారి కుటుంబానికి ఒక భరోసా లభిస్తుందని తెలిపారు.కేవలం రూ.100 రుసుము చెల్లించి టీడీపీ సభ్యత్వం నమోదు చేసుకోవడం ద్వారా అన్ని ప్రభుత్వ పథకాలు అందడంతో పాటు రూ.5 లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు.ఈ నెల 30తో టీడీపీ సభ్యత్వం నమోదు ముగుస్తున్నందున టీడీపీ కార్యకర్తలు, అభిమానులు ప్రతి ఒక్కరు సభ్యత్వం నమోదు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. టీడీపీ సీనియర్ మైనార్టీ నాయకులు ఖాదర్ బాబు, ఇమ్రాన్ ఖాన్, నరసింహమూర్తి, ఊసవరపు రమణ,నాయి బ్రాహ్మణ నాయకులు,స్థానికులు పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన ఉండాలి : జేసీ

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో వినియోగదారులు హక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని పి.జి.ఆర్.ఎస్ హాల్‌లో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వినియోగదారులు తమ హక్కుల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. వినియోగదారులు అమ్మకాలు, కొనుగోలులో ఇబ్బందులు తలెత్తినట్లయితే వినియోగదారుల ఫోరం ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. ప్రభుత్వం వినియోగదారుల శ్రేయస్సుకు న్యాయస్థానాలలో వర్చువల్ విచారణ, డిజిటల్ సౌలభ్యం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనివల్ల వినియోగదారులకు వ్యయ ప్రయాసలకు గురికాకుండా సులభతరంగా ప్రయోజనాలను పొందవచ్చునని ఆయన తెలిపారు. జాతీయ వినియో గదారుల దినోత్సవం సందర్భంగా కాలేజీ, స్కూల్ స్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రశంసా పత్రాలు, మోమెంటోలు, క్యాష్ ప్రైజులు జాయింట్ కలెక్టర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి విలియమ్స్, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తమ్, బాపట్ల వినియోగదారుల సంఘం కార్యదర్శి పి.సి.సాయి బాబా, వినియోగదారుల సంఘాల ప్రతినిధులు,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి న్యాయం చెయ్యండి

విశాలాంధ్ర - చీరాల : ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల ప్రాణాలు కోల్పోయిన రాహుల్ కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే రూ.50లక్షలు ఎక్స్‌గ్రేషియ ప్రకటించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు మాచవరపు జూలియన్ అన్నారు.చీరాల ఫ్లై ఓవర్‌పై ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా బిడ్డను కోల్పోయిన ప్రేమ్ కుమార్ దివ్యల కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చెయ్యాలని కోరుతూ చీరాల ఆర్టీసీ బస్టాండ్‌లో దళిత సంఘాలు నిరసన ప్రదర్శనలు నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ సంతోషంతో పండుగ చేసుకుందామని బట్టలు కొనుగోలు చేసేందుకు చీరాల వచ్చిన ప్రేమ్ కుమార్,దివ్యల కుటుంబాన్ని ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యంతో బిడ్డను కోల్పోయేలా చేసి సోకసముద్రంలోకి నెట్టారన్నారు. పండుగ రోజులలో బిడ్డను కోల్పోయిన దివ్య, ఇంటి పెద్ద ప్రేమ్ కుమార్ సైతం కోమాలోకి పోయి దిక్కుతోచని పరిస్థితిలోకి రావడానికి డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమన్నారు. ఈ ప్రమాదంలో నష్టపోయిన బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆర్టీసీ ఇచ్చే రాయితీలు కాకుండా ఆ దళిత కుటుంబానికి ప్రభుత్వం రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా, బిడ్డను కోల్పోయిన తల్లికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని,డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత మహాసభ జిల్లా అధ్యక్షులు మేరిగ రమేష్ బాబు,వైఎస్సార్ సీపీ నాయకులు గోసాల అశోక్,అల్ ఇండియా అంబేద్కర్ ఆర్మీ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మార్పు దీనరాజు,బడుగు విమలాకర్,దళిత ఐక్యవేదిక అధ్యక్షులు షేక్ మౌలాలి,జంగా సురేష్,మాల మహాసభ అధ్యక్షులు,వై.సందీప్,వడ్డెర సంఘం నాయకుడు వల్లెపు బాల అంకమ్మ రావు,బలహీన వర్గాల సమైఖ్య జిల్లా అధ్యక్షులు శవనం శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలు చేయించుకోవాలి

విశాలాంధ్ర - యద్దనపూడి : రైతులు తమ పొలాలలో మట్టి నమూనాలు తీసి భూసార పరీక్షలు చేయించుకోవాలని వ్యవసాయశాఖ అధికారి ఎన్.మేరమ్మ అన్నారు. మండలంలోని యనమదల, యద్దనపూడి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి భూసార పరీక్షలు చేయించుకో వాలని, అధికారులను సంప్రదించి సిఫారసు మేరకు ఎరువులు వాడుకొని భూమి కాపాడుకోవాలని బీడు భూములను జిప్సంతో బాగు చేసుకోవాలన్నారు. భూమి ఆరోగ్యాన్ని కాపాడవలసిన బాధ్యత రైతుపై ఉంటుందని, రసాయన ఎరువుల వాడకం తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు,నరేంద్ర,వినయ్ రైతులు సూరిశెట్టి శ్రీనివాసరావు, షేక్ బాజీ,కొండల రాయుడు,సతీష్ పాల్గొన్నారు.

ఘనంగా సెమీ క్రిస్మస్

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని సూరవరపుపల్లె గ్రామంలో లూథరన్ చర్చి ఆవరణలో సెమీ క్రిస్మస్ వేడుకలను పాస్టర్ స్టాలిన్ జాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసు క్రీస్తు ప్రేమ, దయను ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలనీ, అందరూ సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని తెలిపారు. క్రైస్తవులకు అతి ముఖ్యమైన పెద్ద పండుగ అయినా క్రిస్మస్ పర్వదినం సందర్భంగా చర్చిలను రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో సలగల శ్రీనివాసరావు,వాక్యోపదేశం చేయగా,బాబు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు కరుణ అందరిపై ఉండాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ప్రభువు ఏసు క్రీస్తు కరుణ మనందరిపై ఉండాలని, ఆయన మార్గం ప్రజలందరికీ అనుసరణీయం అని చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. మండలంలోని ఈపురుపాలెం హరిజనవాడ, తోటవారిపాలెం గ్రామాలలో ఎిచర్ల స్వామిదాస్ నిర్వహించిన గ్రాండ్ క్రిస్మస్ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచమంతా పెద్ద ఎత్తున జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని అన్నారు. ఏసుప్రభువు జన్మించిన రోజున క్రిస్మస్ పండుగ జరుపుకుంటారని, లోక రక్షకుడైన ప్రభువు కరుణ మనందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు పిచ్చయ్యకు సత్కారం

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పాదిలికొండ పల్లిలో హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న డాక్టర్ మొర్రి పిచ్చయ్యకు ఇటీవల రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ప్రధానం చేశారు. సోమవారం పాఠశాలను పర్యవేక్షించడానికి వచ్చిన మార్కాపురం డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి శామ్యూల్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ మొర్రి. పిచ్చయ్యను అభినందించి దుశ్శాలువతో సన్మానించారు. తదుపరి పాఠశాలను పర్యవేక్షించి 10.వ తరగతి విద్యార్థులకు పరీక్షలు రాయడంలో మెలకువలను, చదవాల్సిన అంశాలను అవగాహన పరిచారు. ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి పాఠశాల అభివృద్ధికి తీసుకోవాల సిన చర్యలను చర్చించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మమ్మ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

రాజకీయ లబ్ధి పొందాలనుకోవడం సిగ్గుచేటు

విశాలాంధ్ర-గిద్దలూరు : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్ప మేధావి సంఘసంస్కర్త రాజనీతిజ్ఞుడని ఆయన దేశం కోసం చేసిన సేవలు ఎనలేనివని అలాంటి గొప్ప నాయకుడి కొరకు కాంగ్రెస్ పార్టీ చేసిన మంచి ఏమిటో చెప్పాలని గిద్దలూరు పట్టణ బిజెపి అధ్యక్షుడు అప్పిశెట్టి ఉదయ శంకర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కొన్ని సంవత్సరాల పాటు దేశాన్ని పాలించిందని అంబేద్కర్ పేరు చెప్పి రాజకీయ లబ్ధి పొందుతున్నారు తప్ప ఆయన గొప్పతనం గురించి కీర్తి ప్రతిష్టల గురించి ఏం చేశారు ఒక్క మంచి పని గురించి అయినా చెప్పాలని ఆయన అన్నారు. ఢిల్లీ పార్లమెంట్ భవనంలో అమిత్ షా ప్రసంగిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్ అంటూ ఆయన జపం చేస్తున్నారని ఆయన పేరు అడ్డుపెట్టుకొని రాజకీయ లబ్ధి పొందుతున్నారని నిజంగా అంబేద్కర్ పై చిత్తశుద్ధి ఉంటే ఆయన చేసిన సేవలను గుర్తించి ఆయన కొరకు ఏం చేశారో కాంగ్రెస్ నాయకులు చెప్పాలని కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్ పై ప్రేమ ఉంటే ఆయన ఆశయాలను ఆదర్శాలను గౌరవించి ప్రజల్లో ఆయన గొప్పతనాన్ని చాటాలని అలా కాకుండా ఆయన పేరు అడ్డుపెట్టుకొని బిజెపి ని కించపరచాలని చూస్తే అది కాంగ్రెస్ పార్టీ దిగజారుడుతనానికి కారణం అవుతుందన్నారు.

అధికారులు పంటల సందర్శన

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండలంలోని కటాకని పల్లి, రామచంద్రకోట, గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ గ్రామాలలో సాగు చేసిన మినుము, మిరప పంటలను సందర్శించారు. ప్రస్తుతం మినుము పంట పూత దశలో ఉంది కాబట్టి నోవాలయారాన్ 1 ఎం ఎల్ ,మరియు 13.0.45 (పోటాసి యం నైట్రేట్) 2 కేజీస్ ఒక ఎకరానికి కలిపి పిచికారీ చేయాలనీ రైతులకు తెలియజేసారు. అలాగే మిరప పంటలో వెర్రి తెగులు ను గమనించడం జరిగింది. ఈ తెగులు నివారణకు స్పినో షడ్ 0.3 ఎమ్మెల్ లేదా లేదా క్లోరంత్రానిలిప్రోల్ 0.3 ఎం ఎల్,ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలనీ అలాగే మల్టీ కె కేజీ ఎకరానికి 1పిచికారీ చేయాలనీ రైతులకు తెలియజేసారు. డి. శ్వేత ,సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం అన్నిరంగాల్లో విఫలం

విశాలాంధ్ర - చెరుకుపల్లి : అలవికాని హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన తరువాత అధిక ధరలతో వారిని ఇబ్బంది పెడుతున్న కూటమి ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలమైందని రేపల్లె నియోజవర్గం వైసీపీ సమన్వయకర్త డాక్టర్ ఈవూరి గణేష్ అన్నారు. మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముందుగా నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. దయామయుడైన ఏసుక్రీస్తు చల్లని దీవెన ప్రజలందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. సూపర్ సిక్స్ పేరుతో ఎన్నికల సమయంలో హామీలను గుప్పించి ఏ ఒక్క పథకాన్ని సరిగా అమలు చేయలేక కూటమి నాయకులు ఏదో ఒక సాకు చెబుతూ కాలక్షేపం చేస్తున్నారన్నారు. ఎన్నికలలో ఏ విధమైన కరెంటు చార్జీలు పెంచమని హామీ ఇచ్చి అధికారం చేపట్టిన తరువాత ఆరు నెలల కాలంలోనే కరెంటు చార్జీల పెంపుతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. నిత్యావసర సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుతున్న తరుణంలో గోరుచుట్టుపై రోకలిపోటు చందంగా విద్యుత్ చార్జీలు సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నాయన్నారు. రైతు భరోసా ఇంతవరకు చెల్లించకుండా కాలయాపన చేస్తూ పండిన పంటకు కూడా గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. విద్యార్థులకు అమ్మ ఒడి,విద్యా దీవెన,వసతి దీవెన,ఆరోగ్యశ్రీ తదితర పథకాలన్నీ అటకెక్కాయి అన్నారు. అన్ని రంగాలలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన దుయ్యబట్టారు. పెంచిన విద్యుత్ ఛార్జీలపై నిరసనగా ఈనెల 27న నియోజకవర్గంలోని అన్ని ఎలక్ట్రికల్ ఆఫీసుల వద్ద నిరసన తెలియజేస్తూ అధికారులకు వినతిపత్రం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

ప్రజలకు ఎస్పీ క్రిస్మస్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర - బాపట్ల : బాపట్ల జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ తుషార్‌డూడి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం జరగనున్న క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా ప్రార్థన స్థలాల వద్ద,ముఖ్యమైన ప్రదేశాలలో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ మంగళవారం రాత్రి నుండి క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రార్థనలు నిర్వహిస్తారా న్నారు. క్రైస్తవ సోదర సోదరీమణులు ప్రార్థన మందిరాలకు వెళ్లి ప్రార్థనలలో పాల్గొంటారన్నారు. దానికి తగిన విధంగా భద్రతాపరమైన చర్యలు తీసుకున్నామన్నారు. రాత్రి సమయాలలో పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహిస్తున్నా మన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రార్థన మందిరాలు, చర్చిలు, ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. జిల్లా ప్రజలు ఆనందోత్సా హాల మధ్య క్రిస్మస్ పండుగను జరుపుకోవడానికి పోలీస్ శాఖ పరంగా తగిన రక్షణ చర్యలు తీసుకున్నామన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

పారిశుధ్యంపై శ్రద్ధ వహించాలి: కమిషనర్

విశాలాంధ్ర - వినుకొండ : పట్టణంలో పారిశుధ్యంపై నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఇండోర్ సిటీలాగా శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ అన్నారు. ప్రజారోగ్యాన్ని కాపాడటమన్నది పారిశుధ్య కార్మికులు ఉదయం మొదలుకొని నిత్యం శ్రమదానం వల్లనే సాధ్యమవుతుందని అన్నారు. ప్రజల భాగస్వామ్యం కూడా తోడవ్వాలని కోరుతూ పట్టణం లోని ముఖ్య రహదారుల స్వీపింగ్‌ను కమీషనర్ పరిశీలించారు. తదుపరి పారిశుధ్య సెక్రెటరీలకు మేస్త్రీలకు, పారిశుధ్య కార్మికులకు రాబోతున్న క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి, గణతంత్ర దినోత్సవం మొదలగు ప్రజా పండుగలకు పట్టణంలో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా ప్రార్థన స్థలాల యందు ప్రత్యేకంగా పారిశుధ్యంపై శ్రద్ధ వహించాలని పట్టణ పారిశుధ్యం మరింత మెరుగ్గా ఉండేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు.

విజ్ఞాన్ ఫార్మసీలో అంతర్జాతీయ కాన్ఫరెన్స్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : జనవరి 30 నుంచి మూడు రోజుల పాటు విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో అంతర్జాతీయ కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్న ట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.శ్రీని వాస బాబు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ కాన్ఫ రెన్స్‌కు సంబంధించిన బ్రోచర్‌ను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య ఆవిష్కరించారు. కళా శాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస బాబు మాట్లాడుతూ 'ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ పర్సనలైజ్డ్ డ్రగ్ డిస్కవరీస్-ఏ ఫ్యూచరి స్టిక్ అప్రోచ్' అనే అంశంపై మూడు రోజుల పాటు ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ను 'నెక్స్‌జెన్ ఫార్మా కనెక్ట్-2025' అనే ఇతివృత్తంతో నిర్వహిస్తున్నామని తెలి యజేసారు. ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ మొదటి రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండి యా ప్రెసిడెంట్ డాక్టర్ మోంటు కుమార్ ఎం.పటేల్, గౌరవ అతిథు లుగా ఏపీ ఫార్మసీ కౌన్సిల్ మెంబర్, న్యూఢిల్లీలోని పీసీఐ సెంట్రల్ కౌన్సిల్ మెంబర్లు డాక్టర్ ఎస్ఎల్ఎన్ ప్రసాద్ రెడ్డి, డాక్టర్ ఎం.వెంకట రమణ, ఏపీ ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.విల్లియం కారే హాజరవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, కన్వీనర్లు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఐ శతవసంతాలను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-తెనాలి : సీపీఐ వందేళ్ల ఉత్సవాలను కొల్లిపర మండల పరిధిలోని ఆయా గ్రామాలలో జండా ఆవిష్కరణలతో సభలు, సమావేశాలు జయప్రదం చేయాలని కొల్లిపర మండల సిపిఐ కార్యదర్శి తుంగా బాలస్వామి ఒక ప్రకటనలో కోరారు. ఈ నెల 26వ తేదీన అన్ని గ్రామాల్లో జండాలు ఎగరవేయాలని, బహిరంగ సభలు సాంస్కృతిక ప్రదర్శనలుంటాయని ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. మండల గ్రామాలు తూములూరు, దావులూరు, కొల్లిపర, హనుమాన్‌పాలెం, సిరిపురం, శివలూరు, దంతులూరు, మున్నంగి, వల్లభాపురం గ్రామాల్లో కార్యకర్తలు జండాల ఆవిష్కరణకు సంసిద్ధులయ్యారని పేర్కొన్నారు. 26వ తేదీన నుండి కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

రావినూతల శ్రీరామమూర్తి ప్రధమ వర్ధంతి

విశాలాంధ్ర-తెనాలి : అభ్యుదయ కళాసమితి తెనాలి ఆధ్వర్యంలో మంగళవారం అభ్యుదయ కళాసమితి మాజీ అధ్యక్షులు, రచయిత, నటుడు, దర్శకుడు, సినీ అసోసియేట్ దర్శకుడు కీ.శే.రావినూతల శ్రీరామమూర్తి ప్రధమ వర్ధంతి సభ గాంధీనగర్‌లో కవిరాజాపార్కు సీనియర్ సిటి జన్ హాలులో జరిగింది. కళాసమితి కార్యనిర్వా హక కార్యదర్శి బెల్లంకొండ వెంకట్ రావినూత శ్రీరామమూర్తి జీవిత విశేషాలను వివరించారు. అలపర్తి వెంకటేశ్వరరావు సభకు స్వాగతం పలి కారు. సభకు రచయిత, గాయకులు పొన్నపల్లి గోపాలకృష్ణమూర్తి అధ్యక్షత వహించి మాట్లాడుతూ సాహిత్య సాంస్కృతిక రంగాలకు సంపూర్ణత్వం ఆపాదించిన నాడే ఆకలలు వెలుగొందుతాయని నమ్మి ఆ బాటలో పయనించిన ఆదర్శకళామూర్తి రావినూతల శ్రీరామమూర్తి అన్నారు. సాహిత్యం, సంగీతం, నాటక, నాటికలు, జానపదకళారూపా లను రాష్ట్ర, రాష్ట్రేతరంగా ప్రదర్శించిన శ్రీరామ మూర్తి బహుముఖ ప్రజ్ఞాశాలి అన్నారు. అధ్యక్షత వహించిన సుబ్బారావు మాట్లాడుతూ కళాకారులం దరికీ ఆత్మీయులుగా, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన వ్యక్తి అన్నారు. నంది నాటకోత్సవాల్లో తెనాలికి ప్రప్రథంగా నందిని తీసుకొచ్చిన ఘనత శ్రీరామమూర్తిదేనన్నారు. రచ యిత్రి షేక్ అస్మితున్నిసా మాట్లాడుతూ పాటల మాటల రచనల్లో శ్రీరామమూర్తి ఉద్దండుడన్నారు. సినీరంగంలో కూడా సహకార దర్శకునిగా ఎంతో కృషి చేశారని ఆ చిత్రాలు శతదినోత్సవాలకు నోచు కున్నాయని చెప్పారు. రావినూతలపై పద్యాలు, గేయాలు రాసి వాటిని గానం చేశారు. సభాప్రారం భంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. రావినూతల శ్రీరామ మూర్తి కుమారుడు రావినూతల ప్రకాష్, కుమార్తె లక్ష్మీఅన్నపూర్ణ, బంధుమిత్రులు పాల్గొని శ్రద్ధాం జలి ఘటించారు. సభ ప్రారంభంలో రావినూతల రాసిన గేయాలను మహిళామణులు, గాయకులు అలపర్తి వెంకటేశ్వరరావు, వెలగా సుభాష్‌చంద్ర బోస్, దినేష్, బెల్లంకొండ వెంకట్, త్రివేణి, అపర్ణ, శిరీష, లీలావతి, శు శ్రుత, హరిత, పాటలు పాడి అలరించారు. రఘునాథరావు, బొల్లిముంత కృష్ణ, దేవిశెట్టి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

నాటు సారాతో జీవితాలు నాశనం చేసుకోవద్దు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : గ్రామాల్లో నాటు సారాతో జీవితాలను నాశనం చేసుకోవద్దని జిల్లా ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సి ఐ నరహరి అన్నారు. మంగళవారం మండలంలోని మెట్లబోడుతండా, సుద్దకురవతండాలో నాటుసారా పై జిల్లా అధికారుల ఆదేశాలపై దాడులు నిర్వహించినట్లుగా యర్రగొండపాలెం ఎక్సైజ్ సిఐ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా తండా వాసులు అధికారులతో మాట్లాడుతూ తమ తండాలో నాటు కాయడం. అమ్మకాలుచేయడం లేదని అలా చేస్తే తండాలో పెద్దల మాటకు కట్టుబడి లక్ష రూపాయలు జరిమానా చెల్లించాల్సి వస్తుందని, కావున తండాలో ఎవరు కూడ నాటుసారా తయారీ, అమ్మకాలుచేయడం లేదని, గతంలో ఉండేదని తెలిపారు. ఈసందర్భంగా సిఐ నరహరి మాట్లాడుతూ నవోదయం-2లో భాగంగా సారా రహిత ఏపిగా ఉండాలనే లక్ష్యంతో జిల్లా ఎక్సైజ్ శాఖ ఎస్ విజయ అధ్వర్యంలో ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటుచేయడం జరుగుతుందని తెలిపారు. నాటు సారా వలన జీవితాలు అతలాకుతలం అవుతాయని, దీంతో మీ పిల్లలు కూడ ఎందుకు పనికిరాకుండా పోతారని, కావున ప్రభుత్వం నిర్దేశించిన బాటలో పయనించాలన్నారు. ఈ దాడుల్లో స్పెషల్ సిఐ భాషా ఎస్ఐ కృష్ణారావు సిబ్బంది పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వము ఈ రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఆవుల సురేష్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని వాగు మడుగు పంచాయతీలో అంబాపురం గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు 11 అర్జీలు అందాయని వాటిలో రెండు అర్జీలను అక్కడికక్కడే పరిష్కరించామన్నారు మిగిలిన అర్జీలను విచారణ చేపట్టి వీలైనంత త్వరలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామ న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భయ్యా నాగేశ్వరరావు, పెరికెరత్నం జిల్లెల్ల భాస్కర్ రెడ్డి వెంకటేశ్వర్లు పెరిక బుజ్జి ,పుల్లయ్య మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహదేవన్ రెడ్డి ,వీఆర్వోలు శ్రీనివాసులు రెడ్డి దిలీప్ కుమార్ శ్రీనివాసులు రెడ్డిసర్వేర్ రవీంద్ర ,శంకర్ ,బాషా సాయి ,అర్జీదారులు పాల్గొన్నారు.

వైభవంగా జరిగిన వీరభద్రుని వార్షికోత్సవం

విశాలాంధ్ర-దర్శి : దర్శి పట్టణం శివాలయంలో వెంచేసి ఉన్న వీరభద్రుని ఐదవ వార్షికోత్సవం మంగళ వారం అంగరంగ వైభవంగా జరిగింది. వీరభద్రుని విగ్రహ మునకు భక్తులు పాలతో అభిషేకం చేయగా అనంతరం పురోహితులు పూజా కార్యక్రమం నిర్వహించారు.తదుపరి ప్రసాద వితరణ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా భక్తులు జూపల్లి గోర్రప్ప నాయుడు మాట్లాడుతూ ప్రతి సోమవారము వీర భద్రుని దేవాలయంలో పూజా కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలమ శ్రేయోభివృద్ధి సంఘం నాయకులు జూపల్లి వీరారావు, జూపల్లి కోటేశ్వరరావు, జూపల్లి శ్రీను, జూపల్లి వసంత,జూపల్లి వెంకటరావు,జూపల్లి శ్రీనివాసరావు, జూపల్లి ముద్దయ్య నాయుడు, జూపల్లి ఏడుకొండలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

త్వరలో యుటిఐ మ్యూచువల్ ఫండ్ నూతన శాఖ ప్రారంభం

విశాలాంధ్ర - ఒంగోలు : భారతదేశంలోని ప్రముఖ అసెట్ మేనేజ్మెంట్ సంస్థల్లో ఒకటైన యుటిఐ అసెట్ మేనేజ్మెంట్ కంపెనీ (యుటిఐ ఏఎంసి), ఒంగోలులోని షాప్ నంబర్ 24, 25 లలో పాత గుంటూరు రోడ్ వద్ద యు ఎఫ్ సి తమ నూతన శాఖను ప్రారంభించనున్నట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. 26 డిసెంబర్ 2024న దక్షిణ, తూర్పు ఉత్తర భారతదేశం అంతటా 16 కొత్త యుటిఐ ఫైనాన్షియల్ సెంటర్‌లను (శాఖలు) ప్రారంభిస్తున్నట్లు కంపెనీ ప్రకటించిందన్నారు. ఆర్థిక చేరికను ప్రోత్సహించడానికి మ్యూచువల్ ఫండ్ పెట్టుబడుల ద్వారా ప్రధాన స్రవంతి ఆర్థిక పర్యావరణ వ్యవస్థలోకి బి 30 నగరాల నుండి పెట్టుబడిదారులను తీసుకురావడానికి దేశవ్యాప్తంగా తమ పరిధిని విస్తరించాలని యూటీఐ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఇమ్తియాజుర్ రెహమాన్, ఎండి, సీఈఓ మాట్లాడుతూ 'మేము వ్యూహాత్మకంగా యుటిఐ ఫైనాన్షియల్ సెంటర్‌లను ప్రారంభిస్తున్నా మన్నారు. మా ఆఫరింగ్‌ల యొక్క పూర్తి శ్రేణిని వినియోగదారులకు చాలా దగ్గరగా అందుబాటులో ఉండేలా చూస్తామ న్నారు. గత కొద్దికాలంగా మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులలో వ్యక్తిగత పెట్టుబడిదారుల భాగస్వామ్యంలో పెరుగుదల, ముఖ్యంగా బి 30 నగరాల్లో, మా విస్తరణ చాలా ప్రోత్సాహక రంగా ఉందన్నారు. ఆర్థిక సేవలను సులభతరం చేయడం, అవగాహన కల్పించడం మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులను అందరికీ అందుబాటులో ఉంచడం వంటి దీర్ఘకాలిక లక్ష్యాలకు అనుగుణముగా ఇవి ఉంటాయన్నారు.

దివ్యాంగులను ఆదరించాలి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ప్రతి ఒక్కరూ మానసిక దివ్యాం గులను ఆదరించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్మా రాజయ్య అన్నారు. 65వ ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. యర్రగొం డపాలెం పట్టణంలోని మాచర్ల రోడ్డులో గల సన్ జో సేవాలయ మానసిక వికలాంగుల ఆశ్రమంలో ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు పోలేపల్లి పెద్ద పాలంకయ్య, ప్రధాన కార్యదర్శి కనమాల కోటేశ్వర్లు, షేక్. నాసర్ వలి, ఎస్ వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బస్సు ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : స్కూల్ బస్సు ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని బీ.ఎస్.సీ కాలనీ సమీపంలో మంగళవారం చోటు చేసుకుంది. అందిన సమాచారం మేరకు పెద్ద బొమ్మలాపురం గ్రామానికి చెందిన గుమ్మ వెంకటేశ్వర్లు (50), బొమ్మలాపురం వెళ్తుండగా అదే సమయంలో దోర్నాల గ్రామానికి చెందిన హర్ష పబ్లిక్ స్కూల్‌కు చెందిన స్కూల్ బస్సు బొమ్మలాపురం నుంచి దోర్నాల వస్తుండగ స్కూటర్‌పై వస్తున్న గుమ్మ వెంకటేశ్వర్లు మలుపువద్ద బస్సు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందిన వెంటనే వి మహేష్ దోర్నాల ఎస్ఐ వి మహేష్, తన సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి ఇద్దరు మగ పిల్లలు , ఒక కూతురు వుంది.

రైతు సేవ కేంద్రంలోనే ధాన్యం విక్రయించాలి

విశాలాంధ్ర-దర్శి : దర్శి మండలంలో పెద ఉయ్యాలవాడ, కొర్లమడుగు రైతు సేవా కేంద్రాల పరిధిలోని పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి వి బాలకృష్ణ నాయక్ అధ్యక్షత జరిగింది. ఎంఏఓ బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యం రైతు సేవ కేంద్రంలో అమ్ముకోవలసినదిగా రైతులందరూ వ్యవసాయ శాఖ సేవలను వినియోగించుకోవాలని వ్యవసాయ శాఖ నందు అవలంబిస్తున్నటువంటి పథకాల గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా ప్రతి మంగళ, బుధవారాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా క్షేత్ర సందర్శన జరుగుతుందని పంటలపై ఆశించు చీడపీడలు మరియు తెగుళ్ల గురించి క్షేత్ర సందర్శన ద్వారా తెలియజేయడం జరుగుతుందని తెలియజేశారు. అదేవిధంగా వ్యవసాయ శాఖ అవలంబిస్తున్న పంట నమోదు కార్యక్రమం ద్వారా పంట సాగు చేసినటువంటి రైతులందరూ కూడా పంట నమోదు చేయించుకోవాలని తద్వారా అనేక రకాల ఉపయోగాలు ఉన్నాయని ప్రతికూల పరిస్థితుల్లో పంట నష్టం వాటిలినప్పుడు అదే విధంగా పంటలకు ఇన్సూరెన్స్ వర్తించాలన్న రైతు పండించిన పంటలను మార్కెట్లో గిట్టుబాటు ధరకు అమ్ముకోవాలన్న పంట నమోదు అవసరమని సూచించారు. మరియు ఈ రబీ పంట కాలంలో పొగాకు పంటకు ప్రత్యామ్నాయంగా రైతు సోదరు లందరూ శెనగ, ఇతర పంటలను సాగుచేయాలని సూచించారు. రైతులు తాము సాగు చేసే ప్రతి పంటకు క్రాప్ ఇన్సూరెన్స్ చేయించుకోవాల్సిందిగా సూచించారు. అలాగే ప్రస్తుతం వరి పంటలో ఆశిస్తున్నటువంటి ఉల్లికోడు నివారణకు కార్బొ ఫురన్ 3జీ గుళికలు ఎకరాకు 10 కేజీల చొప్పున వేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమములో వ్యవసాయ సహాయకులు డి.సునీత మరియు సి. మాధురి మరియు రైతులు పాల్గొన్నారు.

వీఆర్వోకు తహసీల్దార్ నివాళి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : పుల్లలచెరువు మండలం ముటుకుల గ్రామం వీఆర్వో ఉప్పుతోళ్ల కోటేశ్వరరావు గుండెపోటుతో మరణించడం జరిగింది. వారి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళు లర్పించిన పుల్లలచెరువు మండల తహసీల్దార్ ఏ బాలకిషోర్, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి కాకర్ల కోటయ్య తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పయ్యావుల ప్రసాద్, పుల్లలచెరువు చెరువు నీటి సంఘం అధ్యక్షులు ,కొలుకులూరి కుమార్ ,మేడికొండ లక్ష్మీనారాయణ, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు తహసీల్దార్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.